విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

గురువారం 13 మార్చి 2025 8 పేజీలు

కొత్త కార్డులు ఎప్పుడో....?

- పేదల సొంతింటి ఆశలపై నీళ్లు
- రేషన్ కార్డు లేకపోవడంతో అనర్హత వేటు
- పి ఎం ఏ వై-2 సర్వేలో స్థానం కోల్పోతున్న నిరుపేదలు
- ఏడాదిన్నర క్రితం ఆగిపోయిన దరఖాస్తుల ప్రక్రియ
- 9నెలలు పూర్తయిన ఊసేలేని కార్డుల వ్యవహారం

ఇల్లు అనేది తీరని కల.ప్రభుత్వం ఆ కలను తీర్చడానికి పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి, పక్కా ఇళ్లు నిర్మించుకునేందుకు చేదోడుగా సహాయం అందిస్తోంది. అయినప్పటికీ అనేకమంది పేదలు తమ సొంతింటి కలను నెరవేర్చుకోలేకపోతున్నారు. అందుకు కారణం వారికి ప్రభుత్వం జారీచేసే రేషన్ కార్డు లేకపోవడమే..!

విశాలాంధ్ర బ్యూరో ఏలూరు: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నీడలేని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు,ఇళ్ళు కట్టించి ఇచ్చేందుకు క్యాబినెట్ లో ఆమోదం తెలిపింది.భూమిలేని పేదలకు పట్టణ ప్రాంతాలలో 2సెంట్లు,గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు చొప్పున స్థలం కేటాయించి ఇళ్ల నిర్మాణానికి తోడ్పడు అందిస్తామని కూటమి ప్రభుత్వం ప్రకటించింది. ఇళ్ల నిర్మాణానికి రూ.3.5లక్షల నుంచి రూ.4 లక్షల వరకు సహాయం అందజేస్తామని ప్రకటించింది. దీంతో పేదల సొంతింటి ఆశలకు రెక్కలు వచ్చాయి.లబ్ధిదారుల జాబితా రూపకల్పనలో భాగంగా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ పి ఎం ఏ వై -2.0 కింద సర్వే నిర్వహిస్తోంది. దీంతో ఇళ్ళు లేని పేదలంతా ఆ సర్వేలో తమ పేర్లు నమోదు చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.అయితే ఊహించని రీతిలో వారిలో చాలామంది అనర్హత బారిన పడుతున్నారు. రేషన్ కార్డు లేదనో..కార్డుదారుల్లోని కుటుంబ సభ్యులకు రేషన్ కార్డులు లేని కారణంగా అనేకమంది పేదలు గృహ నిర్మాణ పథకాలకు అనర్హత బారిన పడుతున్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న పీఎంఏవై సర్వేలో రేషన్ కార్డు లేని కారణంగా అనర్హత వేటు పడుతుండడంతో ఇక తమ సొంతింటి కల నెరవేరదేమోనన్న ఆందోళనకు గురవుతున్నారు.

వైసీపీ ప్రభుత్వంలో అన్యాయం....

గత వైసిపి ప్రభుత్వం పేదలకు సెంటు పట్టాల పేరుతో చాలీచాలని విధంగా పట్టణాలలో సెంటు, గ్రామాలలో సెంటున్నర స్థలాలు ఇచ్చింది.తామే ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పి ఒక రూపాయి కూడా ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే రూ.1లక్ష 80 వేలు తామే ఇచ్చినట్లు ప్రజలను వంచించింది. దీంతో ప్రభుత్వ స్థలం ఇచ్చిన అనేకమంది పేదలు నేటికీ ఇళ్ళు నిర్మించుకోలేక పోయారు.జగనన్న కాలనీల పేరుతో నిర్మించిన కాలనీలలో ఇప్పటికీ రెండింట మూడొంతుల ఇళ్ళు పూర్తి కావాల్సి ఉంది. అలా ఇళ్ళు నిర్మించుకోకుండా ఆగిపోయిన వారు,ఇప్పటికీ స్థలం లేని వారు,ప్రభుత్వం ప్రకటించిన గృహ నిర్మాణ పథకం ద్వారా సొంత ఇల్లు నిర్మించుకోవచ్చు అని ఆశపడుతున్నారు. ఊహించని రీతిలో రేషన్ కార్డుల సమస్య తలెత్తడంతో వారి ఆశలు ఆవిరైపోతున్నాయి. ప్రభుత్వం గృహ నిర్మాణ పథకానికి నిజమైన అర్హులుగా ఉండే నిరుపేదలు,దిన సరి కూలీలు, వలస పనులకు వెళ్లే వారిలో చాలామంది వద్ద రేషన్ కార్డులు కూడా ఉండవు. వైసిపి ప్రభుత్వం హయాంలో రేషన్ కార్డుల విభజన,కొత్త రేషన్ కార్డుల జారీ లేకపోవడంతో కొత్తగా పెళ్లి చేసుకున్న వారికి ఎవరికి రేషన్ కార్డులు రాలేదు.దీనికి తోడు రకరకాల కారణాలు చూపి గత వైసిపి ప్రభుత్వం అనేకమందికి

▶మిగతా 2లో ...

ఉక్కు రంగంలో స్థిరమైన అభివృద్ధికి ప్రణాళికలు

మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

విశాలాంధ్ర - భీమవరం : ముడి ఉక్కు ఉత్పత్తిలో ప్రపంచంలో భారతదేశం రెండవ అతిపెద్ద దేశంగా అవ తరించడం ఆనందంగా ఉందని కేంద్ర ఉక్కు భారీ పరిశ్ర మల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో బుధవారం నిర్వహించిన నూతన స్టీల్ సెక్టార్‌లో పరిశోధన మరియు అభివృద్ధి (ఆర్ అండ్ డి), స్టీల్ రీసెర్చ్ అండ్ టెక్నాలజీ మిషన్ ఆఫ్ ఇండియా వెబ్-పోర్టల్‌లో స్టీల్ కొల్లాబ్ ప్లాట్ ఫారమ్ ను కేంద్ర మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టీల్ పరిశ్రమ రంగంలో సాధించిన అభివృద్ధి గురించి చర్చించడం ఆనందంగా ఉందని అన్నారు. నూతన స్టీల్ సెక్టార్‌లో పరిశోధన మరియు అభివృద్ధి, స్టీల్ రీసెర్చ్ అండ్ టెక్నాలజీ మిషన్ ఆఫ్ ఇండియా వెబ్-పోర్టల్‌లో స్టీల్ కొల్లాబ్ ప్లాట్ ఫారమ్‌ను విజయవంతంగా ప్రారంభించడం ద్వారా ఉక్కు తయారీలో నూతన ఆవిష్కరణలు, స్థిరత్వం, సాంకేతిక పురోగతిని ప్రోత్సహించడానికి ప్రధాన మోదీ నాయకత్వంలో బలమైన పునాదిని వేశామని పేర్కొన్నారు. 2020-21 ఆర్థిక సంవత్సరం నుంచి ఉక్కు డిమాండ్ వృద్ధి జిడిపి వృద్ధిని అధిగమించిందని, ఇది ఆర్థిక అభివృద్ధిలో కీలకమని పేర్కొన్నారు. స్టీల్ రంగ వృద్ధిలో

▶మిగతా 2లో ...

ఏప్రిల్ లోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయాలి

-కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర - తణుకు : ఎస్సీ, ఎస్టీ, బీసీ లబ్ధిదారులకు గృహ నిర్మాణాల్లో ప్రభుత్వం అందిస్తున్న అదనపు ఆర్థిక లబ్ధిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. బుధవారం తణుకు మండలం వేల్పూరు లేవుట్ ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, గృహ నిర్మాణాలు చేపట్టినవి ఎన్ని, చేపట్టాల్సినవి ఎన్ని, ప్రారంభించి పునాది దశలో ఉన్నవి ఎన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది ఉన్నారు, వారికి చేపట్టిన గృహ నిర్మాణాలు ఏఏ దశల్లో ఉన్నాయి ఆరా తీశారు. ఈ సందర్భంగా కాలనీలోని బీసీ లబ్ధిదారు నల్లి అన్నపూర్ణ, ఎస్సీ లబ్ధిదారు పంత గాని మంగ, తదితర లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ స్వయంగా మాట్లాడి గృహ నిర్మాణాలకు ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక లబ్ధిని వివరించారు. పీఎంఏవై గ్రామీణ్, అర్బన్ లో ఇల్లు మంజూరై ఇంకనూ వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు యూనిట్ విలువకు అదనంగా ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. దీనికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులను కూడా విడుదల చేయడం జరిగిందన్నారు. ఎస్సీలు, బీసీలకు రూ.50వేలు, ఎస్టీలకు 75,000 రూపాయలు గృహ నిర్మాణాలకు అదనంగా ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. గృహ నిర్మాణం పూర్తికి యూనిట్ విలువ రూ.1.80 లక్షలకు అదనంగా ఎస్సీలు, బీసీలు అందరికీ

▶మిగతా 2లో ...

గృహ నిర్మాణాల కోసం అదనపు ఆర్థిక సాయం

- ఎస్సీలు, బీసీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు, పివిటిజిలకు రూ.లక్ష
- ఏప్రిల్ 2025లోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న వారికి అదనపు ఆర్థిక లబ్ధి
- జిల్లాలో 7,108 మందికి చేకూరనున్న లబ్ధి
- కలెక్టర్ షన్మోహన్ సగిలి

విశాలాంధ్ర - కాకినాడ : కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాతో కలిసి గృహ నిర్మాణ పథకంపై బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2029 నాటికి అందరికీ ఇళ్ళు నిర్మించాలనే దృఢ నిశ్చయంతో అసంపూర్తి ఇళ్ల నిర్మాణాల పూర్తికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి తెలిపారు. పీఎంఏవై గ్రామీణ్ 1.0, పిఎంఏవై అర్బన్ 1.0లో ఇళ్ళు మంజూరై. ఇంకనూ వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు యూనిట్ విలువకు అదనంగా ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఉత్తర్వులు జివో నెం.9 తేది 10.03.2025 విడుదల చేయడమైనదన్నారు.

జిల్లాలో దాదాపు 7,108 మంది బీసీ, ఎస్సీ, ఎస్టీల గృహాలు వివిధ దశలలో నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. బిసిలు 4,852, ఎస్సీలు 2,131, ఎస్టీలు 125 మంది, లబ్ధిదారులు ఉన్నట్లు గుర్తించామన్నారు. గృహనిర్మాణం పూర్తికి యూనిట్ విలువ రూ.1.80 లక్షలకు అదనంగా ఎస్సీలు, బీసీలు అందరికీ రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు, పివిటిజి(ఆదివాసి గిరిజనులకు) లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అదనంగా అందిస్తుందని తెలిపారు. అయితే వీటి నిర్మాణాలను ఏప్రిల్ 2025లోగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణం పూర్తి చేసుకొనే దశల వారీగా అదనపు మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాకు నేరుగా జమ చేస్తారన్నారు. ఈ మేరకు లబ్ధిదారులు ఇల్లు పూర్తి చేసుకోవడానికి

▶మిగతా 2లో ...

రేపే జనసేన ఆవిర్భావసభ

విశాలాంధ్ర బ్యూరో - కాకినాడ : ఈ నెల 14న శుక్రవారం జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభకు జయకేతనం అని పార్టీ అధినేత పవన్ కల్యాణ్ నామకరణం చేశారు. ఈ విషయాన్ని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ బుధవారం కాకినాడలోని జనసేన కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి వెల్లడించారు. పిఠాపురంలోని చిత్రాడ గ్రామం వద్ద జనసేన పార్టీ నిర్వహిస్తున్న జయకేతనం సభ రాష్ట్ర చరిత్రలో నిలిచి పోతుందని నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి జనసైనికులు, వీర మహిళలు తరలిరానున్నారని ఇంకా ఇతర రాష్ట్రాల నుంచి కూడా జనసైనికులు, ముఖ్యంగా తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల నుంచి సైతం పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జరిగే ఈ సభ స్థానిక చరిత్ర, సంస్కృతికి అద్దం పట్టేలా ఉంటుందని

▶మిగతా 2లో

కొత్త కార్డులు ఎప్పుడో....?

(మొదటిపేజీ తరువాయి)

రేషన్ కార్డులు తొలగించింది. ఇలా అనేకమంది పి ఎం ఏ వై-2.0 లో అనర్హతకు గురయ్యారు.

ఇప్పటికే పలు పథకాలకు దూరం....

రేషన్ కార్డులు లేని కారణంగా ఇప్పటికే ప్రభుత్వం అందించే పలు సంక్షేమ కార్యక్రమాలకు పేదలు దూరం అవుతున్నారు. రేషన్ కార్డులు లేని కారణంగా అనేకమంది వయోవృద్ధులు, ఒంటరి మహిళలు,వితంతువులు పింఛనుకు దూరమయ్యారు.దీపం-2.0 కింద ప్రభుత్వం అందజేసిన ఉచిత గ్యాస్ సిలిండర్ కూడా పొందలేకపోయారు.ప్రభుత్వం నుంచి అందే రేషన్ సరుకులు కూడా పొందలేకపోతున్నారు.తాజాగా పి ఎం ఏ వై-2.0 సర్వేలో కూడా అనర్హత బారిన పడుతుండడంతో మరింత ఆందోళన చెందుతున్నారు.

తక్షణం కొత్త రేషన్ కార్డు జారీ చేయాలి....

ఏలూరు జిల్లాలో 6లక్షల 20వేల 228 రేషన్ కార్డులు ఉన్నాయి. అయితే ప్రస్తుతం కొత్తగా వివాహం అయిన వారు, వివిధ కారణాల వల్ల రేషన్ కార్డు కోల్పోయిన వారు,రేషన్ కార్డుల కోసం ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. సచివాలయాలలో వెబ్ సైట్ ఓపెన్ కాకపోవడంతో నిరాశకు గురవుతున్నారు.దరఖాస్తు చేసుకున్న వారు,చేసుకోవాలనుకుంటున్న వారు 9 నెలలుగా కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నా ప్రభుత్వం నుంచి కనీసం ప్రకటన రావడం లేదు.అయితే ఈనెల 3వ తేదీ వరకు ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా చూపించారు. ఇప్పటికైనా ఎన్నికల కోడ్ అనంతరం ప్రభుత్వం స్పందించి రేషన్‌కార్డులు జారీచేయాలని లబ్ధిదారులు వేడుకుంటున్నారు.

అభివృద్ధికి ప్రణాళికలు

(మొదటిపేజీ తరువాయి)

స్థిరత్వాన్ని సాధించడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ కింద ఆర్థిక సహాయం, ప్రోత్సాహకాలు ఈ రంగం అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తాయని అన్నారు. ఎస్ఆర్డీఎంఐ వెబ్ సైట్ ద్వారా ఆసక్తిగల వాటాదారులను, ఈ రంగం అభివృద్ధికి సహకరించడానికి ఆహ్వానిస్తున్నట్టు, నూతనంగా ప్రారంభించిన మూడు ఆర్ అండ్ డి పథకాలు స్టీల్ రంగ అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయన్నారు. పరిశ్రమ నాయకులు, విద్యా నిపుణులు, టెక్నాలజీ ప్రొవైడర్లు, స్టార్టప్‌లు వంటి వాటాదారులంతా ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని స్టీల్ పరిశ్రమ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని కేంద్ర మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టీల్, విద్యారంగం ప్రముఖులు, అధికారులు పాల్గొన్నారు.

ఏప్రిల్ లోగా

(మొదటిపేజీ తరువాయి)

రూ. 50 వేలు, ఎస్టీలకు రూ. 75 వేలు చొప్పున ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అదనంగా అందిస్తుందని తెలిపారు. అయితే వీటి నిర్మాణాలను ఏప్రిల్ 2025 లోగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణం పూర్తి చేసుకొనే దశల వారీగా అదనపు మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాకు నేరుగా జమ చేస్తారన్నారని కలెక్టర్ లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవడంలో నిధుల మంజూరు కొరకు మధ్యవర్తులు, ఇతరుల మోస పూరిత మాటలు నమ్మరాదని, ఏమైన సమస్యలు ఉన్న యెడల సంబంధిత మండల గృహ నిర్మాణ కార్యాలయం, ఎంపిడివో, మున్సిపల్ కమీషనర్లను సంప్రదించాలన్నారు. జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, ఈఈ ఎం.శ్రీనివాస్. డిఈలు కేడిటి ప్రసాద్, తహసిల్దార్ డివివిఎస్ అశోక్ వర్మ, సర్పంచ్ విశ్వనాథం కృష్ణవేణి, గృహ నిర్మాణ శాఖ, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు, తదితరులు ఉన్నారు.

చెరువులను సర్వే చేసి పరిరక్షించండి

విశాలాంధ్ర - చింతలపూడి : నగర పంచాయతీలో ఉన్న చెరువుల విస్తీర్ణం సర్వే చేయించి సరిహద్దులను గుర్తించి ఆక్రమణ ల తొలగింపునకు చర్యలు చేపట్టాలని సిపిఐ చింతల పూడి పట్టణ కమిటీ డిమాండ్ చేసింది. చింతలపూడి నగర పంచాయతీ పరిధిలో 21 చెరువులు ఉన్నాయని, అవి చింతలపూడి పెద్ద చెరువు మొహిద్దీన్ కుంట,మాదిగ చెరువు, పేరంరాజు కుంట, మాదాపుకుంట, రాళ్ల కుంట, బోయగూడం పెద్ద చెరువు, వేగి లింగే శ్వర స్వామి చెరువు, కోమటికుంట, విభూది కుంట, రంగన్న కుంట, సింగరాజు కుంట, రావులకుంట, కృష్ణ రాయుడు కుంట, రామికుంట, తాడిబంధం చెరువు కోపులకుంట, కముజుల బంధం చెరువు, కొత్తచెరువు, ఈడిగాడి చెరువు, అయ్యగారు కుంట,వీటిలో మూడు కుంటలు పూర్తిగా మాయమయ్యాయని ఆరోపించారు. చింతలపూడి పెద్ద చెరువు, బోయ గూడెం, పెద్ద చెరువు, వేగే లింగేశ్వర స్వామి, చెరువు మొహిద్దీన్ కుంట, ఆక్రమించబడి పెద్ద పెద్ద భవంతులు నిర్మించారని పేర్కొన్నారు. ఇంకా భవన నిర్మాణాలు జరుగుతున్నాయని, మిగిలిన చెరువులు సైతం ఆక్రమించబడి సాగుభూములుగా మారుతున్నాయని తెలిపారు. ఆర్.ఎస్.ఆర్ ప్రకారం 21 చెరువుల విస్తీర్ణం సర్వే చేయించి సరిహద్దులను గుర్తించి ఆక్రమాల తొలగింపునకు చర్యలు తీసుకోవాలని నగర పంచాయతీ కమిషనర్ పి.పావనికి చింతలపూడి భారత కమ్యూనిస్టు పార్టీ పట్టణ కమిటీ వినతి పత్రాన్ని అందించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ మండల సహాయ కార్యదర్శి తొర్లపాటి బాబు మాట్లాడుతూ చెరువులు కుంటల సంరక్షణ వలన చెరువులు కుంటలలో నీరు నిల్వ ఉండడంతో పాటు భూగర్భ జల ప్రమాణాలు పడిపోకుండా ఉంటాయని, వేసవి పశుపక్షాదులకు త్రాగునీరు లభిస్తుందని, భూతాపం, వడగాల్పుల నుండి నుండి ప్రజలు సేద తీరుతారన్నారు. పర్యావరణ ప్రాముఖ్యత దృష్ట్యా భవిష్యత్ తరాల కోసం సుప్రీంకోర్టు తీర్పు మేరకు చెరువులు కుంటలు సంరక్షణ ఎంతైనా ఉందని అందువలన చెరువులు కుంటల సంరక్షణకు చర్యలు గైకొనాలన్నారు. లేనిపక్షంలో సిపిఐ ప్రత్యక్ష ఆందోళనలకు కూడా సిద్ధమవుతుందని తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో సిపిఐ మండల కమిటీ సభ్యులు దంతా కృష్ణ,పట్టణ నాయకులు ఎస్.కె. కాలేషా, తాడిగడప మాణిక్యాలరావు, మోర్తా లక్ష్మణరావు, తదితరులు ఉన్నారు.

అదనపు ఆర్థిక సాయం

(మొదటిపేజీ తరువాయి)

తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని హౌసింగ్ పీడీ ఎన్‌వివి సత్యనారాయణను కలెక్టర్ ఆదేశించారు. అలాగే గృహ నిర్మాణ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డు ఎమెనిటిస్, ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లు ఈ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేసి లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా సమన్వయంతో కృషి చేయాలన్నారు. నిధుల మంజూరులో ఏమైన సమస్యలు ఉన్న యెడల సంబంధిత మండల గృహ నిర్మాణ కార్యాలయం, ఎంపిడివో, మున్సిపల్ కమీషనర్లను సంప్రదించాలన్నారు. . ఈ నెల 18 నుండి 25 వరకు ప్రతి లబ్ధిదారుని ఇంటికి వెళ్లి వారు ఇళ్లు నిర్మించుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఈ నెల 20వ తేదీ లోగా లబ్ధిదారులకు ఎఫ్టిఓ జనరేట్ చేయాలని ఆయన ఆదేశించారు. దీనిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని హౌసింగ్ పిడిఎన్‌వివి సత్యనారాయణను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకట్రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎండిఓలు, తాహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణ స్థలాల క్రమబద్ధీకరణ

కలెక్టర్ వెట్రి సెల్వి

విశాలాంధ్ర - ఏలూరు : అభ్యంతరం కానీ ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని ఈ నెల 2019 అక్టోబర్ 15 వ తేదీ లోపు ఇల్లు నిర్మించుకొని ఉన్న ఆక్రమణలను క్రమబద్ధీకరించుటకు ప్రభుత్వం వారు ఉత్తర్వులు ఇచ్చారని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. అర్హత గల ఆక్రమణదారులు వారి ఇళ్ళను క్రమబద్ధీకరించుటకు గ్రామ, వార్డు సచివాలయాలలో దరఖాస్తును ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని తెలియజేశారు. దరఖాస్తు చేసుకునేందుకు ఈ సంవత్సరం డిసెంబర్ 31చివరి తేదీ అని పేర్కొన్నారు.

గ్రంథాలయాలపై మంత్రి లోకేష్ ప్రకటన హర్షణీయం

విశాలాంధ్ర - భీమవరం : గ్రంథాలయాల ఆవశ్యకత, ప్రాముఖ్యతపై చట్ట సభ వేదిగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రస్తావించడంపై గ్రంథాలయ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు జి.రాంబాబు, ప్రధాన కార్యదర్శి ఎం.డి.జుల్ఫికర్ అలి హర్షం వ్యక్తం చేశారు. బుధవారం వారు మీడియాకు ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ గ్రంథాలయ వ్యవస్థ పట్ల మంత్రికి కలిగిన ఆలోచనతో గ్రంథాలయ ఉద్యోగుల్లో నూతన ఉత్సాహం కలిగిందన్నారు. ప్రస్తుతం గ్రంథాలయ నిర్వహణ, పని వేళలు మార్పు చెయ్యడం వలన గృహిణులు, పోటీ పరీక్షార్థులు, సీనియర్ సిటిజన్స్‌కు గ్రంథాలయాల ఉపయోగించుకొనే సౌకర్యం కలిగించ వచ్చుని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సిబ్బంది కొరత కారణంగా ఒక్కో ఉద్యోగి రెండు శాఖ గ్రంథాలయాలు నిర్వహించడం జరుగుతుందని మంత్రివర్యుల ప్రకటన తరవాత భవిష్యత్ కాలంలో సిబ్బంది కొరతను అధిగమించి అభివృద్ధి పథంలో గ్రంథాలయ వ్యవస్థకు పూర్వ వైభవం వస్తుందన్న ఆశాభావం వారు వ్యక్తం వ్యక్తంచేశారు.

బీసీ బాలికల కళాశాల వసతి గృహం తనిఖీ

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ప్రభుత్వ బిసి బాలికల కళాశాల వసతి గృహాన్ని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో విద్యార్థినిలతో ఆమె ముఖాముఖి నిర్వహించారు. వసతి గృహంలో విద్యార్థినులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని వసతి గృహ వార్డెన్ కుసుమ కుమారికి సూచించారు. విద్యార్థినిల వంటశాలను సందర్శించి , నాణ్యమైన బియ్యంతో భోజనం ఏర్పాటు చేస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈమె వెంట కొత్త రమ ఉన్నారు.

రేపే జనసేన ఆవిర్భావ సభ

(మొదటిపేజీ తరువాయి)

ఉంటుందని మనోహర్ తెలిపారు. ఈ ప్రాంతానికి విశేష సేవలందించిన మహానుభావులను స్మరించుకునే విధంగా మూడు ముఖద్వారాలకు వారి పేర్లు పెట్టామన్నారు. తొలి ద్వారానికి పిఠాపురం మహారాజు రాజా సూర్యారావు బహ దూర్ పేరు పెట్టామని తెలిపారు. ఆయన విద్యాభివృద్ధికి, సేవా కార్యక్రమాలకు ఎనలేని కృషి చేశారని వివరించారు. రెండవ ద్వారానికి రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులకు సహాయం చేసిన డొక్కా సీతమ్మ పేరు పెట్టామని వెల్లడించారు. ఇక మూడవ ద్వారానికి విద్యాసంస్థలు స్థాపించి చరిత్ర సృష్టించిన మల్లాడి సత్యలింగం నాయకర్ పేరు పెడతామన్నారు. భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు జనసేనకు అఖండ విజయాన్ని అందించారని మనోహర్ అన్నారు. పోటీ చేసిన ప్రతి స్థానంలో జనసేన విజ యం సాధించిందని ఇది జనసైనికులు, వీర మహిళలు, నాయకుల నిస్వార్థ సేవలకు ఫలితమని ఆయన కొనియాడారు. అనం తరం జయకేతనం పోస్టరును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ అధ్యక్షుడు తోట సుధీర్, ఎమ్మెల్సీ పి హరి ప్రసాద్, ఎమ్మెల్యేలు పంతం వెంకటేశ్వరరావు(నానాజీ), బత్తుల బలరామకృష్ణ, గిడ్డి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు జన సైనికులు నాయకులు పాల్గొన్నారు.

విలువలు, విశ్వసనీయతకు ప్రతీక వైసీపీ

విశాలాంధ్ర - టి నరసాపురం : విలువలకు,విశ్వసనీయతకు ప్రతీక వైఎస్సార్‌సిపి అని జడ్పీటీసీ సభ్యులు సామంత పూడి బాల సూర్యనారాయణ రాజు అన్నారు. టి నరసాపురం లో వైఎస్సార్‌సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండలం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీను రాజు, వైసిపి ఏలూరు జిల్లా రైతు విభాగం అధ్యక్షులు వాసిరెడ్డి మధు, ఎంపీపీ దారబోయిన లక్ష్మీ, సర్పంచ్ మోదుగు సునంద, ఎంపిటిసిలు నార్లపాటి వెంకటేశ్వరరావు, అర్జా బాలయ్య,దేవరపల్లి ముత్తయ్య, ఉమ్మడి తేజ, వంటిపల్లి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

Notice

Before the Hon'ble AP Endowments Tribunal :: Amaravathi at Pedakakani (Vil & Md), Guntur Dist.

O.A.No: 220/2020

Between:

Sri Nalla Basavalingam Choultry, and Group Temples, rep. by its Executive Officer, Gavaravaram, Eluru Mandal, **West Godavari District - Petitioner**

And

Thota Jefferson - Respondent

To,

Thota Jefferson, S/o. Anand Rao, R/o. D.No. 11-107, Katta Subba Rao Thota, Shanivarapu pet, Eluru Mandal, West Godavari District.

పై నెంబరు ఓ.ఏ.లో రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు/ట్రిబ్యునల్ వారినుండి నోటీసులు పంపినను మీకు ముట్టనందున మీ నోటీసును ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ట్రిబ్యునల్ వారు **ది. 07-04-2025కి** వాయిదా వేసినారు. కావున వాయిదా రోజున **ఉ.గం. 10.30ని.లకు** పై ట్రిబ్యునల్ నందు మీరు స్వయంగాగాని లేదా మీ వకీలు గారి ద్వారాగాని హాజరై మీకుగల అక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది : **7-4-2025**

B.V.Gowri Sankar,
Advocate for Petitioner,
Standing council for Endowments,
West Godavari Dist, Guntur,
Cell:94403 07641

ముదినేపల్లి ప్రెస్ క్లబ్‌లో ఘనంగా పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - ముదినేపల్లి : ముదినేపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు సిహెచ్ నాగరాజు ఏలూరు జిల్లా ఏపీయూడబ్ల్యూజే యూనియన్ కార్యవర్గ సభ్యులు వి. విజయకుమార్ చేత బర్తడే కేక్ కట్ చేయించారు. పాత్రికేయ వృత్తిలో 25 వసంతాలు , ప్రెస్ క్లబ్ సభ్యుల సమస్యల పరిష్కారానికి యూనియన్ దృష్టికి తీసుకు వెళ్లడం వాటిని సాధించుకోవడం , సమాజ సేవకు అంకితమై మంచి వార్తలు రాసి అందరి ప్రజా మన్ననలు పొందారు. సీనియర్ పాత్రికేయుడు విజయ్ కుమార్‌ను ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు భుజంగం, నందీశ్వరరావు, సెల్వరాజు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

15న కలెక్టరేట్ వద్ద ధర్నా

సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు

విశాలాంధ్ర - భీమవరం: అర్హులైన పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు కేటాయించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో ఈనెల 15 వ తేదీన భీమవరం జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి అర్జీదారులతో వ్యక్తిగత దరఖాస్తులు జిల్లా కలెక్టర్ కు సమర్పించనున్నట్లు సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు. బుధవారం భీమవరం పట్టణం దుర్గాపురంలో ఇళు లేని పేదలతో ఇంటి స్థలాల అర్జీలు పూరింప చేశారు. ఈసందర్భంగా భీమారావు మాట్లాడుతూ అర్హులయిన పేదల సొంత ఇంటి కల నెరవేర్చాలని పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇళ్ళ స్థలాలు ఇస్తామని ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని తక్షణమే అమలు జరపాలని భీమారావు డిమాండ్ చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో పేదలు గజం భూమి కూడా కొనలేని పరిస్థితుల్లో ఉన్నారని, స్వంత గృహాలు లేక అద్దె ఇళ్ళకు నెలకు ఐదు నుంచి ఆరు వేల రూపాయలు అద్దెలు చెల్లించలేక తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారన్నారు. జగనన్న నివేశనా స్థలాల్లో ఇళ్ళు నిర్మించుకోలేని లబ్ధిదారులకు కూడా పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని భీమారావు డిమాండ్ చేశారు. ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలన్నారు.ప్రతీ పేద కుంటుంబం ఇంటి స్థలం పొందే వరకు పోరాటం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యుడు మల్లుల శ్రీనివాస్, ప్రజానాట్యమండలి నాయకులు ఛాన్ భాషా, మహిళా నాయకులు కొల్లి సుహాసిని, కె.మల్లేశ్వరి, పులిదిండి ఝాన్సీరాణి, గడిమెళ్ళ కాంతామణి, వర్ల కుమారి, గుత్తుల రాణి పెద్ద సంఖ్యలో అర్జీదారులు పాల్గొన్నారు.

పని భారం తగ్గించాలి

విశాలాంధ్ర- పాలకోడేరు : ప్రస్తుతం ఎంతో పని ఒత్తిడితో సతమతం అవుతున్న పంచాయతీ కార్యదర్శులపై పని భారం తగ్గించాలని పాలకోడేరు మండలం పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి పని పంచాయతీ కార్యదర్శులకు అప్పగించడం వల్ల పని ఒత్తిడిలో ఆందోళనతో అనారోగ్యాలు పాలవుతున్నామన్నారు. మండలంలోని కార్యదర్శులు బుధవారం ఎంపీడీవో కార్యాలయానికి చేరుకొని తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను, సమస్యలకు సంబంధించిన వినతి పత్రాన్ని ఎంపీడీవో రెడ్డయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయా కార్యదర్శులు మాట్లాడుతూ తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తమకు న్యాయం చేకూర్చాలని విన్నవించుకున్నారు. ఎంపీడీవో మాట్లాడుతూ వినత పత్రా న్ని పరిశీలించి సమస్యలను గురించి అధికారులకు, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్య క్ర మం లో జి కృష్ణ మోహన్, కె సుజాత,పి.సరళ, కె పవన్ కుమార్, కేదారేశ్వరరావు, బాల కృష్ణ, బంగారు గోపి, అడబాల రాంబాబు, వెంకటరాజు పాల్గొన్నారు.

పని భారం తగ్గించాలి

ఎంపీడీవోకి గ్రామ కార్యదర్శుల వినతి

విశాలాంధ్ర - గణపవరం : గ్రామ పంచాయతీలో సేవలం దిస్తున్న కార్యదర్శులకు పని భారం పెరిగి పండగ సెలవులు ఇతర సెలవు దినాల్లో కూడా పంచాయతీల్లో పనిచేస్తున్నామని గణపవరం పంచాయతీల కార్యదర్శుల సంఘం అధ్యక్షులు ఎన్ నాగేంద్ర, గౌరవ అధ్యక్షులు దార్ల శివరాం ప్రసాద్ అన్నారు. బుధవారం జిల్లా పంచాయితీ కార్యదర్శుల సంఘం సూచనల మేరకు గణపవరం మండలంలో గల అందరూ కార్యదర్శులు, పంచాయితీ కార్యదర్శులు పై పనిఒత్తిడి తగ్గించాలని గణపవరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్ బేబీ శ్రీలక్ష్మికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గణపవరం మండలం పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు, ఇతర పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

19న మహాధర్నాను జయప్రదం చేయండి

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మెచ్చిబాబు

విశాలాంధ్ర - చింతలపూడి: డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల వేతనాల పెంపుకై ఈనెల 19 విజయవాడలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సిపిఐ పట్టణ కార్యాలయంలో ఈ నెల 19న విజయవాడలో జరుగుతున్న మహా ధర్నా కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం కార్మికులు వేతనాలు నెలకు రూ.10వేలు ఇవ్వాలని, ఎలాంటి కారణాలు లేకుండా అర్ధాంతరంగా తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని, రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ప్రతినెలా బిల్లులు వేతనాలు పెండింగ్ లేకుండా చేయాలని, ప్రమాదం అంచులలో పనిచేస్తున్న వీరికి హెల్త్ కార్డు ఇవ్వాల న్నారు. వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పిఎఫ్, ఈఎస్ఐ,పెన్షన్ సౌకర్యాలతో పాటు గ్రాట్యుటీ ఇవ్వాలని, తదితర డిమాండ్లతో ఈ నెల 19వ తేదీన జరిగే మహ ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కొంగర శాంత, పద్మ,రమాదేవి, భూక్య శాంత, బత్తుల నాగమణి, చిన్ను కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటు నివారణకు పీఎంపీలు కృషి చేయాలి

- గుండె వైద్య నిపుణులు డాక్టర్ ప్రసాద్

విశాలాంధ్ర - గణపవరం: ఇప్పటి కాలంలో చిన్న వయసులోనే గుండెపోట్లు వస్తున్నాయని దాని నివారణకు పీఎంపీలు కృషి చేయాలని తాడేపల్లి గూడెం ఆకాశం హాస్పిటల్స్ ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ డాక్టర్ గౌరీ శంకర్ రెడ్డి అన్నారు. బుధవారం గణపవరం లయన్స్ క్లబ్ సరిపల్లె భవనంలో కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పి ఎం పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) గణపవరం, నిడమర్రు మండలాల ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం ఆకాశం హాస్పిటల్ వారిచే అవగాహన సదస్సు, సర్వసభ్య సమావేశం గణపవరం మండల పి యం పి అధ్యక్షులు మండా సత్యనారాయణ మూర్తి అధ్యక్షతన జరిగింది. అతిథిలైన రాష్ట్ర గౌరవ సలహాదారులు ఎస్.జయ సూర్య మాట్లాడుతూ గుండె సంబంధిత వ్యాధులతో జాగ్రత్తగా ఉండాలని రెగ్యులర్గా ఎక్సర్సైజులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా పి.ఎం.పి అధ్యక్షులు ఏ ఆర్ కె పరమేశ్వర్లు, ఆకాశం హాస్పిటల్స్ మార్కెటింగ్ డైరెక్టర్ ఎస్ హిమ శంకర్, ఏలూరు జిల్లా సహాయ కార్యదర్శి నిమ్మల సుబ్బారావు, శివ శ్రీనివాసరావు, కె అప్పారావు, నిడమర్రు మండల అధ్యక్షులు మూర్తి, సంకు శ్రీను, సుబ్బరాజు, గణేష్ మస్తాన్ వల్లి, బాల బాలాజీ, మధు, విజయకుమార్, పాసకాలు, పాల్గొన్నారు.

అక్రమ చెరువుల తవ్వకాలపై విజిలెన్స్ అధికారుల తనిఖీ

విశాలాంధ్ర - కలిదిండి : అక్రమ చెరువుల తవ్వకాలపై వచ్చిన ఫిర్యాదులపై విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేపట్టారు. మండలం లోని కొరుకొల్లు గ్రామంలోని వీఆర్వో కార్యాలయంలో ఎస్సై రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు రైతులు ఎటువంటి అనుమ తులు లేకుండా అక్రమంగా పంట పొలాలలో మట్టిని తరలించి చెరువులు తవ్వుతున్నారని వచ్చిన ఫిర్యాదు పై తనిఖీలు చేస్తున్నా మ న్నారు. చెరువుల తవ్వకాలకు అనుమతులు ఉన్నాయా లేవా, మట్టి తరలింపునకు ఎటువంటి అనుమతులు ఉన్నాయి అనే దానిపై చెరువులు తవ్విన రైతులను పిలిచి వివరాలు నమోదు చేసుకున్నారు. ఏజీ శ్రీధర్, కానిస్టేబుల్ దుర్గారావు, వీఆర్వోలు రాజబాబు, రవి, వీఆర్ఏలు నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సిఎమ్ఆర్ జ్యూయలరీ షాపు ప్రారంభం

సందడి చేసిన సినీ నటి మీనాక్షి చౌదరి.

విశాలాంధ్ర - ఏలూరు : ఏలూరులో బుధవారం సినీ నటి మీనాక్షి చౌదరి సిఎమ్ ఆర్ జ్యూయలరీ షోరూమ్ ప్రారంభించారు. సిఎమ్ఆర్ జ్యూయలరీ షోరూమ్ లో నేటి మహిళలు మెచ్చే, నచ్చే విధంగా ఆధునిక మోడల్ గోల్డ్ ఆభరణాలు అందుబాటులో ఉన్నాయని, ఏలూరు పరిసర ప్రాంతాల ప్రజలకు సిఎమ్ఆర్ జ్యూయలరీ షాప్ అధునాతన ఆభరణాల ఘని అని మీనాక్షి చౌదరి అన్నారు. ఈకార్యక్రమం లో ప్రముఖ పారిశ్రామికవేత్త అం బికా కృష్ణ, చందన మోహన్ రావు, మావూరి వెంకట రమణ పాల్గొన్నారు.

డెంటల్ కాలేజీలో బాంబు కలకలం

విశాలాంధ్ర- భీమవరం టౌన్ : జిల్లా కేంద్రమైన భీమవర విష్ణు డెంటల్ కాలేజీలో బాంబు ఉందని కాలేజీ యాజమాన్యానికి బుధవారం మెయిల్ రావడంతో కాలేజీ యాజమాన్యం అప్రమత్తమై విద్యార్థులను, వైద్యం కోసం వచ్చిన వారిని హుటాహుటిన బయటకు పంపించి, పోలీసులకు సమాచారం అందించారు, సమాచారం అందుకున్న పోలీస్ సిబ్బంది, బాంబు స్కాడ్ టీంలు, డాగ్స్ స్క్వాడ్ లు, సంఘటనకు చేరుకుని తనిఖీలు నిర్వహించారు, సాయంత్రం ఐదు గంటల వరకు, ఏ విధమైన ఆచూకీ దొరకపోవడంతో అంత ఊపిరి పీల్చుకున్నారు, అయితే, ఈమెయిల్ ఎక్కడి నుంచి వచ్చిందని తెలుసుకోవడానికి ప్రయత్ని స్తామని పోలీసు అధికారులు తెలిపారు.

ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిద్దాం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదిద్దామని జంగారెడ్డిగూడెం డివిజనల్ పంచాయతీ అధికారి రజవుల్లా పేర్కొన్నారు. మండలంలో కన్నాపురం గ్రామంలో బుధవారం ఆయన పర్యటించి గ్రామంలోని దుకాణాల యజమానులతో మాట్లాడుతూ చెత్తను రోడ్లపై వేయకుండా పంచాయతీ సిబ్బంది వచ్చినప్పుడు, తడి చెత్తను, పొడి చెత్తను, వేరువేరుగా చేసి వారికి అందజేయాలని అన్నారు. తడి చెత్త,పొడి చెత్త గ్రామం నందు సంపద తయారీ కేంద్రం పనిచేయు విధానాన్ని తెలిపి కరపత్రాలను దుకాణదారులకు అందజేశారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీ ఆర్డీ జి. సతీష్,పంచాయతీ కార్యదర్శి ఎల్.రవికు మార్, సురేష్,సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింటు కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, గన్నవరం కాపురస్తురాలు **మూల్పూరి నాని బాబు గారి భార్య మూల్పూరి పద్మ అనే పద్మ కుమారి** గారి సూచనల మేరకు ఇందుమూలంగా యావన్మందికి తెలియ చేయునది ఏమనగా...

నా క్లయింటు ఈ దిగువ తెలిపిన షెడ్యూలు ఆస్థి అనగా ఏలూరు జిల్లా నూజివీడు సబ్ రిజిస్ట్రారు వారి ఇలాఖా ఆగిరపల్లి మండలం, వట్టిగుడిపాడు గ్రామ పంచాయతీ పరిధిలో చేరిన అనంతసాగరం గ్రామములో **ఆర్.ఎస్.169 దరిమిలా 169/3 లో య.1.25 సెం.లు** భూమికి సర్వ హక్కు దారులై ఉన్నారు.

నా క్లయింటుకు డబ్బు అవసరమై గన్నవరం మండలం, గన్నవరం గ్రామం రాయనగర్ **డో.నెం. 9-173 కాపురస్తురాలు శ్రీ నర్రా రామకృష్ణారావు** గారి **భార్య నర్రామణి గారితో ది.22-08-2014** తేదీన ఒక అంగీకార పత్రం వ్రాసుకుని ఉన్నారు. సదరు అంగీకార పత్రం ప్రకారం దిగువ తెలిపిన షెడ్యూలు దాఖలా ఆస్తిని నా క్లయింటు సదరు **నర్రామణి** గారికి అస్వాధీనపు విక్రయ ఎగ్రిమెంట్ కమ్ జనరల్ పవర్ ఆఫ్ ఆటార్నీ వ్రాసే విధంగాను దాని నిమిత్తము సదరు నర్రామణి గారు నా క్లయింటుకు **రూ.16,50,000/-** లు ఇచ్చే విధంగాను సదరు **రూ.16,50,000/-** లను వడ్డీతో సహా నా క్లయింటు వారికి తిరిగి చెల్లించే విధంగాను, నా క్లయింటు తిరిగి చెల్లించిన దరిమిలా సదరు అస్వాధీనపు విక్రయ ఎగ్రిమెంట్ కమ్ జనరల్ పవర్ ఆఫ్ ఆటార్నీ దస్తావేజును రద్దు చేసే విధంగాను ఒక అంగీకార పత్రం వ్రాసుకుని ఉన్నారు.

అయితే సదరు **రూ.16,50,000/-** లలో **నర్రామణి** గారు నా క్లయింటుకు **రూ.10,00,000/-**లు మాత్రమే ఇచ్చి **ది.22-08-2014** తేదీన ఒక అస్వాధీనపు విక్రయ ఎగ్రిమెంట్ కమ్ జనరల్ పవర్ ఆఫ్ ఆటార్నీ దస్తావేజును వ్రాయించుకొని సదరు దస్తావేజును నూజివీడు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో **దస్తావేజు నెం.5911/2014**గా రిజిష్టర్ చేయించుకుని ఉన్నారు.

అయితే నా క్లయింటు **మూల్పూరి పద్మ** గారికి సదరు మొత్తమును వడ్డీతో సహా చెల్లించిననూ **అస్వాధీనపు విక్రయ ఎగ్రిమెంట్ కమ్. జనరల్ పవర్ ఆఫ్ ఆటార్నీ దస్తావేజును** రద్దు చేయకుండా కాలయాపన చేస్తూ సదరు పై తెలిపిన భూమిను ఇతరులకు విక్రయించడానికి ప్రయత్నించుచున్నారని నా క్లయింటుకు తెలియ వచ్చినది. అటువంటి క్రయ విక్రయాలు చెల్లనేరవని నా క్లయింటు ఇప్పటికి పై తెలిపిన ఆస్థిని సర్వసంపూర్ణ హక్కు భుక్తములతో అనుభవించుచున్నారనియు సదరు **నర్రామణి** గారు చేసే **మోసపూరితమైన** చర్యలపై నా క్లయింటు సదరు **నర్రామణి గారి పై సివిల్ మరియు క్రిమినల్ చర్యలు** తీసుకొనుటకు ఉపక్రమించినారనియు, సదరు పై **తెలిపిన భూమిపై ఎవరైనా ఎటువంటి క్రయ విక్ర**యాలు జరిపినను నా క్లయింటును గాని దిగువ తెలిపిన షెడ్యూలు ఆస్థిని బైండు చేయజాలవనియు నా క్లయింటు తీసుకొను సివిల్ క్రిమినల్ చర్యలకు బాధ్యులు అవుతారని ఇందు మూలంగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు : కృష్ణాజిల్లా (ప్రస్తుతము ఏలూరు జిల్లా), నూజివీడు సబ్ రిజిస్ట్రారు యిలాఖా, ఆగిరిపల్లి మండలం, వట్టిగుడిపాడు గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన అనంత సాగరం గ్రామంలోని **ఆర్.ఎస్.నెం.169 రు దరిమిలా 169/3** దాఖలా **య.1.25 సెంట్లు** భూమికి హద్దులు : **తూర్పు** : 20 వెడల్పు దారి అ 118-0 లు, **దక్షిణం** : గోగినేని వెంకట రామకృష్ణ మరియు సౌజన్య గార్ల భూమి- అ 473.3 లు, **పడమర** : ఆలూరి లక్ష్మి నారాయణ గారి భూమి - అ 123.6 లు, **ఉత్తరం** : మూల్పూరి భాను ప్రకాష్ గారి భూమి అ- 447.10 లు. ఈ నాలుగు హద్దుల మధ్య **య.1.25 సెంట్లు** భూమి

ఇస్సంశెట్టి ఉషా జ్యోతి, న్యాయవాది
డో.నెం.ఎ- 2, ఎఫ్.-8, లచ్చన్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్,
దాపు బుచ్చయ్య కాలనీ,
మధురానగర్, విజయవాడ - 520004
ఫోన్ నెం. 9010058884

విజయవాడ : తేది: 12-03-2025

పేదలకు ఆవాసాలు కల్పించాలి

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు

విశాలాంధ్ర - భీమవరం : అర్హులయిన పేదలందరికీ ఆవాసాలు కల్పించాలని, అందరికీ ఇళ్లు ఇస్తామని ఎన్నికల్లో కూటమి నాయకులు ఇచ్చిన హామీని నెరవేర్చాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు డిమాండ్ చేశారు. పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇళ్ళ స్థలాలు ఇస్తామని కూటమి నాయకులు ఎన్నికల్లో ఇచ్చిన హామీని తక్షణమే అమలు జరపాలని డిమాండ్ చేస్తూ పట్టణ సిపిఐ నాయకులు గాంధీనగరం తదితర ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలకై పేదలకు దరఖాస్తులు ఇచ్చి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా చెల్లబోయిన మాట్లాడుతూ పేదలకు స్వంత గృహాలు లేక కాలువ గట్లు, చెరువు గట్లు ఇలా ఎక్కడబడితే అక్కడ బరకాలు, తడికెలు పెట్టుకుని అరకొరా జీవితం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరందరికీ ఇళ్లు కట్టించి ఇవ్వాలని లేనిపక్షంలో పెను ఉద్యమాలు చేస్తామని చెల్లబోయిన హెచ్చరించారు. టిడ్కో ఇళ్లు ఎప్పుడో కొట్టారని వీటికి లబ్ధిదారులు వడ్డీలకు వడ్డీలు చెల్లించాలేక దుర్భర పరిస్థితుల్లో ఉన్నారని వారందరికీ గృహాలు అందచేయాలని చెల్లబోయిన కోరారు. కూటమి నాయకులు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ 15న కలెక్టరేట్ వద్ద ఇళ్లు లేని నిరుపేదలతో ధర్నా నిర్వహించి కలెక్టర్ కు వినతి పత్రం అందిస్తామని పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరుకావాలని చెల్లబోయిన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి వై.వి. ఆనంద్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎం.లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటు న్నట్లు నగర పాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎం ఆర్.పెదబాబు, కమి షనర్ ఏ.భాను ప్రతాప్ చెప్పారు. ఏలూరు నగరపాలక సంస్థ కార్యాల యంలోని మేయర్ ఛాంబర్లో బుధవారం అండర్ గ్రౌండ్ డ్రైనేజీల్లో పనిచేసే కార్మికులు అనారోగ్యానికి గురికాకుండా ప్రతి ఆరు నెల లకు ఒకసారి పరిశుభ్రతకు సంబంధించిన వస్తువులను కార్మికులకు అంద జేశారు. కో-ఆప్షన్ సభ్యులు పెదబాబు, కమిషనర్ ఏ.భాను ప్రతాప్ మాట్లా డుతూ నగరపాలక సంస్థ పరిధిలో 26 మంది అండర్ గ్రౌండ్ డ్రైనేజీలను శుభ్రపరిచే కార్మికులు ఉన్నారని, వృత్తిపరంగా వారు చేసే పనులు కారణంగా వ్యాధులు, ఇన్ఫెక్షన్స్ వ్యాధులు భారిన పడే ప్రమాదం ఉందని, అందువల్ల ఉద్యోగుల ఆరోగ్యాన్ని పరిగణలోకి తీసుకుని ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ ప్రభుత్వ పరంగా ఇస్తున్నామన్నారు. అంతేకాకుండా వీరికి ప్రతి నెల ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి అన్ని రకాల చెకప్‌లు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమి షనర్ జి.చంద్రయ్య, డిఈ రజాక్, ఏఈ సాయి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సూపర్వైజర్ దాసు, కార్పొరేటర్లు సబ్బన శ్రీనివాసరావు, తంగెళ్ల రాము ఉన్నారు.

గుత్తా వెంకటేశ్వరావుకు పలువురి పరామర్శ

విశాలాంధ్ర - చింత లపూడి : తెలుగు రైతు ఏలూరు జిల్లా అధ్యక్షులు గుత్తా వెంకటేశ్వ రావు అస్వస్థతకు గురి కావడం తో చింతలపూడి ఏఎంసి మాజీ చైర్మన్ జగ్గ వరపు ముత్తారెడ్డి పరామర్శించారు. చింతలపూడి మండలం శివపురం గ్రామానికి చెందిన గుత్తా వెంకటేశ్వరరావుకు నాలుగురోజుల క్రితం గుండె పోటు రావడంతో విజయవాడ ప్రవేటు ఆస్పత్రిలో గుండెకు స్టంట్ వేయం చగా మంగళవారం శివపురం గ్రామంలో వారి నివాసాకి ముత్తారెడ్డి చింతల పూడి మాజీ జడ్పీటీసీ తాళ్ళూరి రాధారాణి, మండలపార్టీ అధ్యక్షులు మాటూరి వెంకట రామయ్య, మాజీ అధ్యక్షులు అప్పనదొర, కొత్తపూడి శేషగిరిరావు, ఆది జగన్, గుత్తా వెంకటేశ్వరావు సత్యనారాయణ, నరసింహారావు, సల్మాన్ రాజు, పరామర్శించారు.

పూల సాగుపై దృష్టి సారించాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర - భీమవరం : జిల్లాలోని రైతులు అధిక ఆదాయం పొందేందుకు పూల సాగుపై దృష్టి సారించాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. బుధవారం ఆనంద ఇన్ హౌటల్లో ఉద్యా నవన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి పూలసాగు, ఉద్యాన విలువ ఆధారిత ఉత్పత్తులపై అవగాహన సదస్సులో రైతులకు శిక్షణ తరగతుల కార్యక్ర మానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సింగపూర్, మలేషియా దేశాలతో పాటు, ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోని హైదరాబాద్, రాయలసీమ, కడియం పూల సాగుకు ప్రసిద్ధిగాంచ డంతోపాటు, అక్కడి రైతులు అధిక లాభాలను ఆర్జి స్తున్నారు అన్నారు. జిల్లాలో ఎక్కువ నీటి నిల్వలు ఉన్న ప్రాంతాలను గుర్తించి పూల్ మకాన్ సాగుకు దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని పెనుగొండ, సిద్ధాంతం ప్రాంతాల్లో కూరగాయలు సాగు చేసు న్నారని, అలాగే జిల్లాలో పువ్వుల సాగుకు అనువైన ప్రాంతాలను గుర్తించి రైతులను అవగాహన కల్పించి ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో రైతులు అధిక ఆదాయం వచ్చే ఉద్యాన పంటల వైపు పంట మార్పిడి చేయాలన్నారు. పాలి హౌస్ సాగులో బహిరంగ సాగు కంటే మూడు రేట్లు దిగుబడులు ఎక్కువ వచ్చే అవకాశం ఉన్నదన్నారు. పాలి హౌస్ నిర్మాణానికి అయ్యే ఖర్చులో 50% రాయితీగా గరి ష్టంగా ఎకరానికి రూ.16.00 లక్షల రాయితీ సదు పాయం ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. పాలి హౌస్ లో పూలు, కూరగాయల పంటల సాగుకు ఎక రానికి గరిష్టంగా రూ.5.00 లక్షల రాయితీ సదుపా యం వుందని తెలిపారు. అవకాశాన్ని అభ్యుదయ రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. తొలుత పూల సాగు పై కెవికె హెడ్ డాక్టర్ మల్లికార్జున్, డైరెక్టర్ ఆఫ్ ఫ్లోరి కల్చర్ డాక్టర్ డివిఎస్ రాజు, ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ పి.లలిత కామేశ్వరి, జిల్లా వ్యవసాయ శాఖ అధి కారి జెడ్.వెంకటేశ్వరరావు జిల్లాలో పూల సాగుకు ఉన్న అవకాశాలు, దేశ విదేశాల్లో మార్కెటింగ్ వంటివాటిపై కార్యక్రమంలో వివరించారు. సదస్సు లో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఆర్.దేవానంద్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, నాబార్డ్ డీడీఎం టి.అనిల్ కాంత్, ఉండి కెవికె హెడ్ అండ్ కోఆర్డినేటర్ డాక్టర్ మల్లికార్జున్, కడియం మండలం వేమ గిరి రీజనల్ సెంటర్ డైరెక్టర్ ఆఫ్ ఫ్లోరి కల్చర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ డివిఎస్ రాజు, హార్టి కల్చర్ అడి షనల్ డైరెక్టర్ డాక్టర్ బి.హరినాథ్ రెడ్డి, కొవ్వూరు హార్టికల్చర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ పి.లలిత కామేశ్వరి, సైంటిస్ట్ డాక్టర్ వి.శివకు మార్, వేమగిరి ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ రాం పాల్, రైతులు,వ్యాపారులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు సలహాలు, సూచనలు ఇవ్వండి

కలెక్టర్ వెట్రిసెల్వి

విశాలాంధ్ర - ఏలూరు : ఎన్నికల ప్రక్రియ సజావుగా జరి గేందుకు గుర్తింపు పొం దిన రాజకీయ పార్టీలు తమ సూచనలు, సల హాలు అందించాలని కేంద్ర ఎన్నికల సంఘం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది. ఈ నేపథ్యంలో ఈనెల 31 లోపు రాజకీయ పార్టీలు తమ సూచనలను సం బంధిత వెబ్ సైట్ ద్వారా తెలియజేయవచ్చని ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి పేర్కొన్నారు. చట్టపరమైన పద్ధతిలో ఎన్నికల ప్రక్రియలను మరింత బలోపేతం చేయడానికి పరస్పర చర్య కోసం పార్టీ అధ్యక్షులు, సీని యర్ నాయకులను ఎన్నికల సంఘం ఆహ్వానిస్తుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ తెలిపారు. ఓటరు నమోదు అధికారి, జిల్లా ఎన్నికల అధికారి లేదా ముఖ్య ఎన్నికల అధికారి స్థాయిలో ఏవైనా పరిష్కరించని సమస్యల కోసం అన్ని జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల నుండి భారత ఎన్నికల సంఘం సూచనలను ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. బుధవారం రాజకీయ పార్టీలకు జారీ చేసిన వ్యక్తిగత లేఖలో, కమి షన్ ఏర్పాటు చేసిన చట్టానికి అనుగుణంగా ఎన్నికల ప్రక్రియలను మరింత బలోపేతం చేయడానికి, పర స్పర అనుకూలమైన సమయంలో పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ సభ్యు లతో పరస్పర చర్చలను ఆశిస్తోందని తెలిపారు. ఈనెల 31 లోగ కమిషన్‌కు చర్య తీసుకున్న నివేదికను సమర్పించాలని ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. నియమాల ప్రవర్తన, 1961బీ సుప్రీంకోర్టు ఆదేశాలు మరియు భారత ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు జారీ చేసే సూచనలు, మాన్యువల్‌లు, హ్యాండ్‌బుక్‌లు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించడానికి వికేంద్రీకృత, బలమైన, పారదర్శక చట్టపరమైన పద్ధతిలో ఏర్పాటు చేశాయని కలెక్టర్ తెలిపారు.

'వెలుగు'లో వసూళ్ల వత్తిడి

విశాలాంధ్ర - చాట్రాయి : సమాజం అట్టడుగు పొరలలో దారిద్రవ రేఖకు దిగువన ఉన్న నిరుపేద మహి ళల జీవితాల్లో ఆర్థిక వెలుగులు నింపడం కోసం పూర్వం రోజులలో చంద్రబాబు నాయుడు పాలన కాలంలో వెలుగు పథకం పేరుతో మహిళా స్వయం సహాయక శక్తిని పెం పొందిస్తే నేడు ఇన్నార్లిల పాలనలో అవినీతికి నిలయంగా మారిందని పలువురు అంటున్నారు. ఎవరికోసం వెలుగు లో వసూళ్ళ ఒత్తిడి పెరిగిందని చర్చించుకోవడం గమ నార్హం. చాట్రాయి మండలంలో పూర్వం రోజులలో వెలుగు పథకానికి ఒక ప్రత్యేకమైన గౌరవం గుర్తిం పు ఉండేది. ఇతర జిల్లాల వారు వచ్చి వెలుగులో మహిళల ఆర్థిక అభివృద్ధి గురించి పరిశీలించిన సందర్భాలు అనేకం ఉండేవి. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో మాత్రం వెలుగు కార్యాలయం అవినీతికి నిలయంగా మారిందని వసూళ్ల కోసం ఒత్తిడి పెరిగిపోయిందని అంటున్నారు. ప్రతి పనికి ఒక రేటు పెట్టి ప్రతిరోజు రెండు నుంచి మూడు వేల వరకు వసూలు చేస్తున్నారని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. స్త్రీనిధి దరఖాస్తుకు రూ.100 నుంచి 200,లింకేజీ కి,రూ.300 నుంచి రూ.500 వరకు,సిఐఎఫ్ రుణాలకు రూ.1లక్షకు వెయ్యి రూపాయలు వసూలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఎవరైతే వారి వసూళ్లకు సహకరించలేద వారిని నూజివీడు పిలిపించి టార్గెట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. చాట్రా యి మండలంలో 38 వివిఒలలో సుమారు 1400 గ్రూపులలో 15 వేల మందికి మహిళలు స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్నట్లు తెలుస్తోంది. మండలంలో దళిత గిరిజన బలహీన వర్గాల మహిళల జీవితాల్లో ఆర్థిక వెలుగులు నింపుతూ క్రియాశీలకమైన పాత్ర పోషిస్తున్న వెలుగు పథకం నిలయంగా మారడం వలన నిరుపేదలకు ఇబ్బందులు కలుగుతున్నాయని పలువురు అంటున్నారు. గడచిన కొన్ని సంవత్సరాల నుండి ఆరుగులను పేట ప్రగతి వివోలో రూ.7లక్షల 50 వేలు ఎవరు స్వాహా చేశారో తెలియని పరిస్థితి.చిన్నంపేట మదర్ తెరిసా వివోలో రూ.7 లక్షలు,మరిబంధం ధనలక్ష్మి వివోలో రూ.7లక్షలు ఇలా నిరుపేద మహిళలకు సంబంధించిన లక్షలాది రూపాయల సొమ్మును ఎవరు స్వాహా చేస్తున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొంది. సంవత్సరాల గడుస్తున్న కొద్దీ పనిచేసే సిబ్బంది బదిలీలపై వెళ్ళిపోతున్నారు.స్వాహా చేసిన డబ్బులు మాత్రం తెలియని పరిస్థితి. వెలుగు ఎవరి కోసం పని చేస్తుందో అర్థం కావడం లేదని పలువురు ఆవేదన నుంచి వ్యక్తం చేస్తున్నారు. మరి ముఖ్యంగా ఇటీవల కాలంలో ఎన్నడు లేని విధంగా వసూళ్ల ఒత్తిడి పెరగడానికి కారణం ఏమిటి అనేది కూడా అర్థం కావడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వ పథకానికి దరఖాస్తు చేసుకోవాలి : ఎంపీడీవో

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహి స్తున్న పథకానికి అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని కొయ్యలగూడెం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే కిరణ్ కుమార్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు బీసీ, కాపు, అగ్రవర్ణ పేద మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ , తదుపరి కుట్టు మిషన్ ఇచ్చుటకు నూతన పథకము ప్రవేశ పెట్టారు. కాపున 18-50 సంవత్సరముల వయస్సు కలిగి ఆసక్తి గల మహిళలు సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం, మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయములలో, మీ పరిధిలోగల వార్డ్, గ్రామ సచివాలయములలో రైస్ కార్డు, ఆధార్ నెంబర్, మొబైల్ నెంబర్, కుల ధృవీకరణ పత్రములతో దరఖాస్తు చేసుకోవాలి అని కొయ్యలగూడెం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే కిరణ్ కుమార్ తెలిపారు. దరఖాస్తు చేసుకోవ దానికి ఈనెల 22 వ తేదీ వరకు గడువు ఉన్నట్లు ఆయన తెలియజేశారు. అర్హులైన వారు ఈ పథ కాన్ని సద్వినియోగం చేసుకోవాలని కిరణ్ కుమార్ తెలియజేశారు.

దళిత హక్కుల పోరాటసమితి జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - రాజోలు : మార్చి 25వ తేదీన మలికిపురం మండలం రామరాజులంక అంబేద్కర్ స్మృతివనంలో జరిగే దళిత హక్కుల పోరాటసమితి జిల్లా మహాసభలను విజయవంతం చేయా లని దళిత హక్కుల పోరాటసమితి నాయకులు దేవ రాజేంద్రప్రసాద్ పిలుపు నిచ్చారు. బుధవారం రామరాజులంక గ్రామంలో జరిగిన సమావేశంలో మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాసభలకు జిల్లా నలుమూలల నుండి 300 మంది ప్రతినిధులు హాజరతారని, దళితులపై దాడులు, దళితహక్కులు, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, దళితుల సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై చర్చించి భవిష్యత్ కార్యక్రమం రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాకర. శ్రీనివాస రావు, నల్లి బుజ్జిబాబు, దొండపాటి చిట్టిరాజు, భానోజీ, చంద్రమోహన్, గేదెల తిరుపతి, ఎడ్ల మాణిరావు తదితరులు పాల్గొన్నారు.

ఫోక్సో చట్టంపై మహిళలకు అవగాహన

విశాలాంధ్ర - గండేపల్లి : మం డల కేంద్ర మైన గండేపల్లి గ్రామ ంలో మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో బుధవారం మండల గ్రామ సమాఖ్య ప్రతినిధులకు వివోఎలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం పడాల చారిటబల్ ట్రస్ట్ మరియు డిఆర్‌డిఎ వారి సమ్యుక్త ఆధ్వర్యంలో మహిళల యొక్క చట్టాలు, చిన్న పిల్లలపై జరుగుతున్న హత్యచారాలు మరియు పోక్సో చట్టం యొక్క విధివిదానాలు సమాజంలో చిన్న పిల్లలపై జరుగుతున్న అన్యా యాలు గురించి మహిళలు తప్పనిసరిగా అవగహన కలిగి ఉండాలన్నారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అందరికి అవగాహన కల్పించారు. డిఆర్‌డిఎ హెచ్‌డి/జండర్ ఎపిఎం అనిల్, గండేపల్లి ఏపీఎం సన్యాసిరావు పడాల చారిటబల్ ట్రస్ట్ సిబ్బంది గ్రామ సమాఖ్య ప్రతినిధులు సిసిలు అకౌంటెంట్ వివోఎలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన రైల్వే జీఎం

విశాలాంధ్ర - సామర్లకోట : వార్షిక తనిఖీలలో భాగంగా సామర్ల కోట రైల్వే స్టేషన్లో జరుగుతున్న అభి వృద్ధి పనులను దక్షిణ మధ్య రైల్వే జీఎం అనిల్ కుమార్ జైన్ పరిశీలిం చారు. బుధవారం ఉదయం ప్రత్యేక సెలూన్ రైల్లో జీఎం అనిల్ కుమార్ సామర్లకోట చేరుకున్నారు. రూ.25. 37 కోట్లతో సామర్లకోట రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్న విషయం విధితమే. కాగా స్టేషన్‌కి సంబంధి ంచి ప్లాట్ ఫామ్ విస్తరణ, అభివృద్ధి, ప్లాట్ ఫామ్ సుందరీకరణ పను లను, వెయిటింగ్ హాల్ అభివృద్ధి, స్టేషన్ విద్యుద్దీకరణ, ఎస్కలేటర్, టాయిలెట్స్ అభివృద్ధి పనులను, స్టేషన్ ఆవరణను రైల్వే సూపరిండెంట్ రమేష్ రైల్వే ఇంజనీర్ రవికాంత్‌తో కలిసి రైలుబండ్లు లాకింగ్ సిస్టం, స్టేషన్లో ఏర్పాటు చేసిన బోర్డులను పరిశీలించి పలు సూచనలను జీఎం అనిల్ కుమార్ జైన్ చేశారు. అంతకు ముందు కాకినాడ రైల్వే స్టేషన్ సంబంధించి అభివృద్ధి పను లను పరిశీలించి సామర్లకోట చేరుకుని రైల్వే స్టేషన్లో సందర్శించి అనంతరం విజయవాడ వైపు బయలుదేరి వెళ్లారు.

జనసేన ఆవిర్భావ దినోత్సవానికి తరలిన శ్రేణులు

విశాలాంధ్ర-దేవరపల్లి: జనసేన ఆవిర్భావ దినోత్సవా నికి గోపాలపురం నియోజకవర్గం 8 ప్రత్యేక బస్సు లతో పాటు పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడ గ్రామంలో జరిగే ప్లీనరీ సమావేశానికి వెళు తున్నట్టు గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ డి సువర్ణరాజు పేర్కొన్నారు. దేవరపల్లి లో బుధవారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గోపాల పురం నియోజక వర్గంలో నాలుగు మండలా లైన గోపాలపురం దేవరపల్లి నల్లజర్ల ద్వారకా తిరుమల మండలాల నుండి భారీ స్థాయిలో పార్టీ నాయకులు కార్య కర్తలు వీర మహిళలు తరలి వెళ్తున్నట్టు తెలిపారు. ఎప్పటికీ నియోజకవర్గంలో నాలుగు మండలాలలో జనసేన పార్టీ సమన్వయ కమిటీ సమావేశం మండల అధ్యక్షులుతో ఏర్పాటు చేసి చర్చించినట్లు తెలిపారు. 11 సంవత్సరాలు పూర్తి చేసు కుని 12వ సంవత్సరంలో జనసేన పార్టీ అడుగుపెడు తున్న సందర్భంగా చిత్రాడలో ఆవిర్భావ దినోత్సవం వేడుకలు జరుగుతున్నట్లు తెలిపారు. జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్య క్షుడు పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ విధి విధానాలు పార్టీ భవిష్యత్తులో చేపట్టి పోవు కార్యక్రమాలు వివరిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు దాసరి శేషారావు కంబాల సత్తిబాబు వెంకటేశ్వరరావు సంభ శ్రీనివాస్ సిద్ద తాతబ్బాయి నాయుడు దుర్గాప్రసాద్ ఆకుల నాని నరసింహమూర్తి జాజిమొగ్గల శ్రీనివాస్ కవల సీతారత్న సూర్య కుమారి జనసేన నేతలు వీరా మహిళలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై శిక్షణ

విశాలాంధ్ర - గండేపల్లి : రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఆదేశాల ప్రకారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు ఎమ్మార్వో ఆర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం రబీ-24-25 సీజన్‌కు గాను ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహణ పై ధాన్యం కొనుగోలు సిబ్బందికి, రైతు సేవా కేంద్రాల వ్యవ సాయ, ఉద్యాన సహాయకులుకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం పౌరసరఫరాల శాఖ వారు నిర్వహిం చారు. టెక్నికల్ ఇంజనీర్ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ ధాన్యం రవాణా వాహనాలు నమోదు, రైతు వారి కొనుగోలు ప్రక్రియ పై అవగాహన కల్పించారు. ఎమ్ ఎల్ఓ పాయింట్ ఇన్చార్జి చక్రి మాట్లాడుతూ ధాన్యం నాణ్యత ప్రమాణాలు నిర్ధారణ పై వివరాలు తెలి పారు. అగ్రికల్చర్ ఏఓ సద్గురుమూర్తి, సివిల్ సప్లై పర్సన్ వీరాస్వామి, వీఆర్వోలు పాల్గొన్నారు.

నాటు సారా తయారీదారులపై పోలీసులు దాడి



విశాలాంధ్ర-కడియం : అక్రమ ంగా నాటు సారా తయారు చేస్తున్న వారిపై దాడిచేసి ఒక రిని అరెస్టు చేసినట్లు కడియం సీఐ అల్లు వెంకటేశ్వరరావు తెలి పారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కడియం మండలం, కడియపు లంక గ్రామ శివారులో అక్రమంగా నాటు సారాయి తయారు చేస్తు న్నట్లు విశ్వసనీయ సమాచారం రావడంతో ఎస్సై నాగ దుర్గా ప్రసాద్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించినట్లు తెలిపారు. నాటు సారా తయారు చేస్తున్న పిడింగొయ్యి గ్రామ నికి చెందిన గెద్దం వేణు, మరో ముగ్గిరిపై కేసు నమోదు చేశా మని తెలిపారు. ఘటన స్థలం నుండి 250 లీటర్ల నాటు సారా, ఒక మోటార్ సైకల్ స్వాధీనపరచుకున్నట్లు తెలిపారు. ఐదు వేల లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి, ఒకరిని అరెస్టు చేసినట్లు సీఐ వెల్లడించారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది వెంకట రమణ, సుబ్రహ్మణ్యం, ఈశ్వర్, రవి పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు క్లస్టర్ సమావేశాలు

విశాలాంధ్ర-అమలాపురం: కొంకాపల్లి జెడిఎన్ మున్సిపల్ హైస్కూల్లో జరుగుతున్న క్లస్టర్ కాంప్లెక్స్ మీటింగ్‌ను బుధవారం ఆర్‌జెడి జి నాగమణి సందర్శిం చారు. క్లస్టర్ సమావేశాలను గురించి ఆర్జెడి క్లస్టర్ సమావేశానికి హాజరైన టీచర్స్‌ను ఉద్దేశించి. రాష్ట్రవ్యాప్తంగా క్లస్టర్ సమావేశాలు చాలా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారని, దీని ద్వారా విద్యా వ్యవస్థలో సమూల మార్పులు జరుగుతాయని, భవిష్యత్తులో మరింత ప్రామాణిక విద్యను విద్యార్థులకు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అందుకు ప్రతి ఉపాధ్యాయులు విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెంచే విధంగా క్యాంపియన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఇబి సెక్రటరీ బి హనుమంతరావు, క్లస్టర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కె ఘన సత్యనారాయణ, ఎపిఒ ఎంఎకె భీమారావు, ఏఎల్ఎస్ఓ రమేష్, సీఆర్ పిఎం అనుష తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో 18న మినీ జాబ్ మేళా

విశాలాంధ్ర-జగ్గంపేట : ఈ నెల 18న జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి సంస్థ ఆధ్వర్యంలో మినీ జాబ్ మేళా నిర్వహిస్తునట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎం కొండలరావు, కాలేజీ ప్రిన్సిపాల్ దేవరపల్లి చెన్నారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో వరుణ్ మోటార్స్, డైకిన్, ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, మెడ్ ప్లస్ పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. వివిధ ఉద్యోగాలు పొందేందుకు టెన్త్, ఇంటర్, ఏనీ డిగ్రీపూర్తి చేసిన 19 నుంచి 35 సంవత్సరాల స్త్రీ, పురుషులు అర్హుల న్నారు. జాబ్ మేళాలో అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలకు ఎంపిక చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని నిరు ద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in నందు తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయ్యి ఇంటర్యు లకు రెజ్యూమ్‌తో పాటు ఆధార్, సర్టిఫికెట్లు జిరాక్సు కాపీలతో హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు 8688 977277, 8247788247 నంబర్లలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటలలోపు సంప్రదించాలని సూచించారు.

భవిష్యత్తులో వైసీపీదే విజయం

విశాలాంధ్ర - అనపర్తి : భవిష్యత్తులో జరిగే అన్ని ఎన్నికల్లో విజయం వైసీపీదేనని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం వైయస్సార్సీపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగాస్థానిక కెనాల్ రోడ్డులో గల వైయస్సార్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే సత్తి పూలమాలవేసి, నివాళులర్పించి పార్టీ జెండా ఆవిష్కరిం చారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సత్తి ఆధ్వర్యంలో స్వీట్లు పంచి పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రరెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), బిక్కవోలు మండల పార్టీ కన్వీనర్ పోతుల ప్రసాదరెడ్డి, సర్పంచ్ వారా కుమారి, కొండేటి భీమేష్, వెలగల లక్ష్మీ నారాయణరెడ్డి, సత్తిబాబు, నల్లమిల్లి మురళీమోహన్ బాల కృష్ణారెడ్డి (మురళి), వల్లభశెట్టి రామ సతీష్, శ్రీనివాసరెడ్డి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విద్యార్థులూ ర్యాగింగ్ జోలికి పోవద్దు

విశాలాంధ్ర-గండేపల్లి : గండేపల్లి మండలం సూరం పాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో యాంటీ ర్యాగింగ్ కమిటీ ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్ అవేర్నెస్ ప్రోగ్రాంను నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డా కె రవి శంకర్ తెలియజేసారు. ఈ ప్రోగ్రాంకు ముఖ్య అతిథిగా గండేపల్లి సబ్ ఇన్స్పెక్టర్ యువి శివ నాగ బాబు, పెద్దాపురం సబ్ ఇన్స్పెక్టర్ వి మౌనిక పాల్గొన్నారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ మన మాటల ద్వారా లేదా చర్యల ద్వారా ఇతర విద్యార్థిని వేధించిన, ఆటపట్టించడం లేదా దురుసుగా ప్రవర్తించడం వంటి చర్యల ద్వారా చికాకు, కష్టం, మానసిక హాని, భయం వంటి క్రమశిక్షణా రహిత కార్యకలాపాలకు పాల్పడటం ర్యాగింగ్ పరిధిలోకి వస్తాయి అని తెలిపారు. ర్యాగింగ్ చేయడం వలన వచ్చే అనర్థాలు, యాంటీ ర్యాగింగ్ చట్టం, ర్యాగింగ్ జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, ర్యాగింగ్ వలన నిజ జీవితంలో జరిగిన విషయాలు ఉదహ రిస్తూ విద్యార్థులకు ర్యాగింగ్ పట్ల అవగాహన కల్పించారు. 112 నెంబర్‌కు డయల్ చేయడం వలన ప్రమాదకర పరిస్థితుల్లో ఎలా రక్షణ పొందవచ్చు, శక్తీ యాప్ గురించి విద్యార్థులకు తెలిపారు. రోడ్ సేఫ్టీ, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ సేఫ్టీ, సైబర్ క్రైమ్, ఆడ పిల్లలు ఎలా అప్రమత్తంగా ఉండాలి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా కె రవి శంకర్, యాంటీ ర్యాగింగ్ కమిటీ కో ఆర్డినేటర్ విస్సీ థెరిస్సా, అధ్యాపకులు డా బి ఎన్‌బి వైదేహి, డా ఎన్ దివ్య, డా వేద ప్రియ, అమల, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా వైసీపీ 'యువత పోరు'

- కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి
- విద్యార్థులు, నిరుద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కలెక్టర్ కార్యాలయ వద్ద నిరసన

విశాలాంధ్ర - ఆత్రేయపురం : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి రావులపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద వైయస్సార్సీపి జెండా ఆవిష్కరణ చేసి అనంతరం అక్కడి నుండి కొత్తపేట నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి వెళ్లి కొత్తపేట గవర్నమెంట్ హాస్పిటల్ నందు గర్భిణీ స్త్రీలకు మరియు పేషెంట్లకు దుప్పట్లు, వస్త్రాలు మరియు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా చేపట్టిన "యువత పోరు"కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీగా అమలాపురం కలెక్టరేట్ వద్దకు చేరుకుని ఆర్డీవోకి వినతిపత్రం అందజేశారు.

పిఠాపురంలోని చిత్రాడలో జనసేన
ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చెయ్యాలి

విశాలాంధ్ర - రావులపాలెం : జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చెయ్యాలని రావులపాలెం మండల అధ్యక్షులు తోట స్వామి పిలుపునిచ్చారు సమాజంలో రాజకీయాల్లో మార్పు కోసం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, సినీ హీరో పవన్ కళ్యాణ్ 2014లో స్థాపించిన జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఈ నెల 14 తేదీన పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని చిత్రాడలో జరగనుందని తోట స్వామి తెలిపారు. బుధవారం రావులపాలెంలో ఈ సందర్భంగా తోట స్వామి మాట్లాడుతూ మార్పు కోసం ప్రజా సేవ కోసం సమాజహితం కోసం 2014లో జన్మించిన జనసేన పార్టీ 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులతో నూరు శాతం ఘన విజయాలను సాధించిదన్నారు. జనసేన కొత్తపేట నియోజకవర్గం ఇంచార్జి బండారు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జన సైనికులు, జన సేవ కులు, ప్రతీ గ్రామం నుండి అందరు కలిసిగట్టుగా పాల్గొని జనసేన ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఉమెన్ ఫ్రెండ్లీ అవార్డుకు ఎంపిక కావడం అభినందనీయం

విశాలాంధ్ర - ఆలమూరు : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఉమెన్ ఫ్రెండ్లీ అవార్డుకు మండల కేంద్రమైన ఆలమూరు ఎంపిక కావడం అభినందనీయమని గుమ్మిలేరు గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు వ్యాఖ్యానిం చారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్దకు బుధవారం ఆయన విచ్చేసి సర్పంచ్ నేలపూడి లావణ్య, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె మోక్షంజలిని పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఉమెన్ ఫ్రెండ్లీ అవార్డు పోటీలకు ఎంపిక కావడం గ్రామస్తుల అదృష్టంగా భావిస్తున్నా న్నారు. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జాతీయ స్థాయిలో ఉమెన్ ఫ్రెండ్లీ అవార్డును దక్కించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. నాతి కుమార్ రాజా, వి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఫీజు పోరుకు భారీ ర్యాలీ

విశాలాంధ్ర - సామర్లకోట : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పెద్దాపురం నియోజకవర్గ ఇంచార్జ్ దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సామర్లకోట ప్రసన్నాంజ నేయ నగర్‌లో ఉన్న వైసిపి కార్యాలయం వద్ద దొరబాబు పార్టీ జెండాను ఆవిష్కరించి, 15వ వసంతంలోకి అడుగుపెడుతున్న వైసిపి పార్టీకి సంబంధించి కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నియోజకవర్గ వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలసి నిర్వహించారు. యువత పోరు ఫలో కలెక్టరేట్ కార్యక్రమ ంలో భాగంగా జిల్లా కలెక్టర్ వినతిపత్రం అందించేందుకు భారీ ర్యాలీగా కాకినాడ బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో నెక్కంటి సాయి ప్రసాద్, పూజా జాన్ మోజెస్, బొబ్బరాడ సత్తి బాబు, పాగా సురేష్ కుమార్, తలారి దొరబాబు, దవులూరి సుబ్బారావు, మన్యం చంద్రరావు, రెడ్నం సునీత దొరబాబు, తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అమలాపురంలో కలెక్టరేట్ ముట్టడించిన వైకాపా

భారీ ర్యాలీ నిర్వహించిన శ్రేణులు

విశాలాంధ్ర - అమలాపురం : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు యువత పోరు బాట కార్యక్రమం అమలాపురంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, నిరుద్యోగ యువత హోరెత్తించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు పినిపే విశ్వరూప్ ఆధ్వర్యంలో అమలాపురం పట్టణంలోని నల్లవంతెన వద్ద నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు వేలాది మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేసి కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. జడ్పీ చైర్మన్ వేణుగోపాలరావు, ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ రావు, మాజీ ఎమ్మెల్యేలు చిర్ల జగ్గిరెడ్డి, పాముల రాజేశ్వరి దేవి, పొన్నాడ సతీష్ కుమార్, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, రామచంద్రపురం, ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి, సాయిరాజు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

విశాలాంధ్ర - సీతానగరం: కలకలం రేపిన తాళం వేసిన ఇంటిలో చోరీ. మండలంలో రఘుదేవపురం గ్రామ పంచాయితీ పరిధిలో ఎస్సి కాలనిలో బుదవారం తాళం వేసిన ఇంటిలో చోరీ జరిగింది. వివరాల్లోకి వెళితే ముత్తుపు రాంబాబు అనే ఆసామి తన భార్య తమ తాటాకు ఇంటికి తాళం వేసి కూలి పనికి వెళ్లడంతో ఇంటి దగ్గర ఎవరు లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తి గోడ దూకి ఇంటి తాళం పగలకొట్టి బీరువా తాళం కూడా తెరచి బీరువాలో ఉన్న ఒక కాసు బంగారపు గొలుసు, నాలుగు జతల చెవి దిద్దులు మొత్తం నాలుగు కాసుల బంగారం చొరికి గురైందని బాధితులు 112కి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి పోలీసులు క్లూస్ టీమ్ ద్వారా దర్యాప్తు ప్రారంభించడం జరిగింది. దీనితో చుట్టూ పక్కల స్థానికుల ఇలాంటి సంఘటనలు మళ్ళీ జరగకుండా దొంగలను పట్టుకొని కఠినంగా శిక్షించాలని కోరారు.

సీపీఆర్ సేఫ్టీ ప్లేస్‌లోనే చేయాలి : డాక్టర్ సి కామేశ్వరరావు

విశాలాంధ్ర - కరప : మనిషి అపస్మారక స్థితిలో ఉన్నప్పుడు సేఫ్టీ ప్లేస్‌కి తీసుకువెళ్లి సిపిఆర్ చేసినట్లయితే మెదడు, గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీ వంటి ఆర్గాన్స్‌కు రక్తప్రసరణ జరిగి మనిషి స్పృహలోకి వస్తారని రంగరాయ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ సి కామేశ్వరరావు పేర్కొన్నారు. కరప మండలం వేలంగి గ్రామం జిల్లా పరిషత్ హైస్కూల్ నందు లైన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ బోండా వెంకన్నరావు, డాక్టర్ బోండా సూర్యారావు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి, విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన కల్పించారు. లైన్స్ క్లబ్ ద్వారా 85 వేల రూపాయలు విలువ చేసే కుర్చీలను హైస్కూలుకు అందజేశారు. మనిషికి హార్ట్ ఎటాక్ వచ్చినప్పుడు ప్రథమ చికిత్స ఎలా అందించాలో పిల్లలకు అవగాహన కల్పించారు. డాక్టర్ బోండా సూర్యారావు మాట్లాడుతూ నేడు మానవ జీవనశైలి, ఆహారపు అలవాట్లు, వస్తున్న మార్పుల వలన హార్ట్ ఎటాక్ సర్వసాధారణంగా వయసుతో సంబంధం లేకుండా వస్తుందని, సరైన అవగాహన లేక ఎంతోమంది ప్రాణాలు విడుస్తున్నారని అటువంటి వారిని రక్షించేందుకు ప్రథమ చికిత్స ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. బాలకృష్ణ, హైస్కూల్ ప్రెసిడెంట్‌గా డాక్టర్ చుండ్రు వెంకన్నరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి, సత్యానందం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిడిపిఓ అంగన్వాడీ కేంద్రాలు తనిఖీ

విశాలాంధ్ర - జగ్గంపేట : మండలంలోని జె కొత్తూరు గ్రామంలోని అంగ న్వాడీ కేంద్రాలను జగ్గంపేట ప్రాజెక్ట్ సిడిపిఓ ఎమ్ పూర్ణిమ బుధవారం విట్ చేశారు. గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించి పిల్లలకు చదువుపై ఉన్న ఆసక్తి గురించి తెలుసుకున్నారు. వారికి అర్థమయ్యే రీతిలో అంకెలను బోధించారు. ఆలా కాసేపు వారితో గడిపి, గ్రామంలోని బాలింతలు, గర్భిణీలు ఇళ్లకు వెళ్లి పౌష్టికాహారం అందుతుందా అని అడిగి తెలుసుకు న్నారు. పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారికి ఆమె సూచిం చారు. సూపర్ వైజర్ అమ్మాజీ అంగన్వాడీ సిబ్బంది ఉన్నారు.

జగ్గంపేటలో వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - జగ్గంపేట : మండల కేంద్రమైన జగ్గంపేటలో బుధవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట నరసింహం ఆధ్వర్యంలో మెయిన్ సెంటర్‌లో ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక బాలాజీ నగర్‌లో ఉన్న పార్టీ కార్యాలయం వద్ద వైసీపీ జెండాను ఎగర వేశారు. నరసింహం మాట్లాడుతూ రాష్ట్రానికి మళ్లీ జగన్ను ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యంగా పనిచేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వైసిపి కాకినాడ జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు ఒమ్మి రఘురామ్, గండేపల్లి ఎంపీపీ చల్లగళ్ల దొరబాబు, పార్టీ మండల అధ్యక్షులు రావుల గణేష్ రాజా, వరప్రసాద్ పాల్గొన్నారు.

కౌలు రైతు వెంకటేశ్వరరావు ఆత్మహత్య

విశాలాంధ్ర - తాళ్లరేవు : తాళ్లరేవు మండలం పి మల్లవరం పంచా యతీ పత్తిగొందికి చెందిన కౌలు రైతు పెళ్ళెట్టి వెంకటేశ్వరరావు(45) ఆత్మహత్య చేసుకుని మృతిచెందారు. బంధువులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో సొంత భూమితో పాటు కొంత కౌలుకి తీసుకుని వ్యవసాయం చేశాడు. వ్యవసాయంలో నష్టం రావడం వల్ల అప్పులు తీరక కొంత కాలం హైదరాబాదులో పని చేశారు. తిరిగి కాకినాడలో కూలిపని చేస్తూ ఉన్నారు. మంగళవారం రాత్రి యానాం బీచ్‌కు చేరుకుని గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అపస్మారక స్థితిలో ఉన్న వెంకటేశ్వరరావును యానాం పోలీసులు సహకారంతో కాకినాడ ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతిచెందారు. యానాం ప్రభుత్వ ఆసు పత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. మృతునికి భార్య నాగలక్ష్మి, వివాహమైన కుమార్తెలు శ్రీదేవి, జ్యోతిశ్రీ ఉన్నారు. ఈ సంఘటనతో గ్రామంలో బంధుల రోధనలతో విషాద ఛాయలు అలముకున్నాయి.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర - రాజానగరం : పేదల సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు ప్రవేశ పెట్టిన గృహ నిర్మాణ పథకం వినియోగించుకుంటూ గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలనీ మే నెలాఖరు నాటికి పూర్తి చెయ్యాలని హౌసింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.రాజ్ కుమార్ అన్నారు. మండలంలోని సూర్యరావుపేటలో నిర్మిస్తున్న పలు గృహాలను బుదవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ,ఎస్సీ,ఎస్టి లబ్ధిదారుల కోసం ఏపీ ప్రభుత్వం పీఎంఎవై అర్బన్ గ్రామీణ బిఎల్సీ ఎన్టీఆర్ హౌసింగ్ క్రింద అదనంగా నిధులు మంజూరు చేస్తుందని ఈ అవకాశాన్ని అర్హులైన లబ్ధిదారులకు సద్వినియోగం చేసుకోవాలనీ కోరారు. దీనిలో భాగంగా బీసీ, ఎస్సీ లబ్ధిదారులకు అందగా రూ.50 వేలు, ఎస్టి లబ్ధిదారులకు రూ.75 వేలు అందిస్తున్నట్లు చెప్పారు. రాజానగరం మండలంలో ఇంటి నిర్మాణ పనులను పూర్తి చెయ్యవల్సిన జాబితా ను వెల్లడించారు. దీనిలో భాగంగా మొత్తం 721 లబ్ధిదారులు ఉండగా వారిలో బీసీలు 393, ఎస్సీలు 321, ఎస్టీలు ఏడు మంది లబ్ధిదారులు ఉన్నారన్నారు. సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహాయం వివరాలు వివరించాలని సూచించారు.అనంతరం స్థానిక ఎస్సి కులానికి చెందిన రాపాక సుజాత తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఏపీ సిఎం చంద్రబాబు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డిఈ ఆర్. వెంకటేష్ బాబు, ఏఈ ఏ వి రామారావు,సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అమరజీవి పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా కాళీకృష్ణ

విశాలాంధ్ర-దేవరపల్లి: అమరజీవి పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా దేవరపల్లి మండలం దేవరపల్లి గ్రామానికి చెందిన శ్రీకాకుళపు కాళీకృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనకు ఉత్తర్వులు అందాయి ఈ పదవిలో 2025 మార్చి నుండి 2027 మార్చి 8తేదీ వరకు కొనసాగుతారు. ఈ సందర్భంగా శ్రీకాకుళపు కాళీ కృష్ణ ఆర్యవైశ్య సంఘంలో ఎన్నో పదవులు నిర్వహించి సామాజిక కార్యక్రమాల్లో కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. మంచి సామాజిక వేత్తగా పేదబడుగు వర్గాలకు ఆర్థికంగా వెనుకబడిన ఆర్యవైశ్యులకు విశేష సేవలు అందించారు. చెన్నై నగరం కేంద్రం జాతీయ స్థాయి సంస్థగా పని చేయుచున్న అమరజీవి పొట్టి శ్రీరా ములు పరిరక్షణ సమితి ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యక్షుడు 2 సంవత్సరాల పాటు కొనసాగుతారు. కాళీ కృష్ణ మాట్లాడుతూ తాను చిన్నప్పటి నుండి వ్యాపార రంగంలో ఉండి అనేక సేవా కార్యక్రమంలో పాల్గొంటు న్నారన్నారు. దేవరపల్లి ఆర్యవైశ్య సంఘంలో వివిధ పదవులు అలం కరించి జిల్లా రాష్ట్రస్థాయిలో ఆర్యవైశ్య సంఘంలో పదవులు పొంది ఆర్యవైశ్యులకు ముఖ్యంగా పేద ఆర్యవైశ్యులకు బడుగు బలహీన వర్గాలకు సేవలం దిస్తున్నాను తెలిపారు. తనను నియమించిన ఆర్యవైశ్య ప్రముఖులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దేవరపల్లి ఆర్యవైశ్య ప్రముఖులు అభినందించారు.

ఈ పంట సోషల్ ఆడిట్ లిస్టులో రైతుల వివరాలు సరిచూసుకోవాలి

విశాలాంధ్ర - కడియం : ఈ పంట సోషల్ ఆడిట్ లిస్టులో రైతుల వివరాలు చూసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి మాధవరావు సూచించారు. కడియం మండలం మాధవ రాయుడు పాలెం గ్రామంలో రైతు సేవా కేంద్రం నందు జిల్లా వ్యవసాయ అధికారి మాధవరావు, మండల వ్యవసాయ అధికారి కె ద్వారకాదేవి కలిసి మాధవరాయుడు పాలెం గ్రామ సర్పంచ్ అన్నందేవుల వీర వెంకట సత్యనారాయణ (చంటి), గ్రామ నాయకులు మరియు రైతుల సమక్షంలో రైతు సేవా కేంద్రంలో ఈ పంట సోషల్ ఆడిట్ లిస్ట్ ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాధవరావు మాట్లాడుతూ రైతుల పంట నమోదు వివరాలలో ఏవైనా మార్పులు చేయవలసి ఉంటే, మీ యొక్క రైతు సేవా కేంద్రాలలో ఈ నెల పద్దెనిమిదవ తేదీ లోపల మార్పించుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర - ఏలేశ్వరం : మండల వ్యవసాయ అధికారి బి జ్యోతి ఆధ్వర్యంలో రబీ సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు శిక్షణా కార్యక్రమంను స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహిం చారు. ఎంపీపీ గొల్లపల్లి నరసింహామూర్తి (బుజ్జి) ముఖ్య అతిథిగా విచ్చేశారు. ప్రస్తుతం దాల్వా సాగు కోత దశకు చేరుకున్నందున ధాన్యం కొనుగోలు సిబ్బంది అందరూ రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించి ప్రతీ రైతూ కనీస మద్దతు ధర పొందే విధంగా సహకరిం చాలని తెలిపారు. ఎంఎస్ఒ జి రవి, సివిల్ సప్లై డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ ఎస్ దుర్గా ప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్ సివిల్ సప్లై పి నాగ ప్రసాద్, అన్ని గ్రామాల విఆర్ఓలు, రైతు సేవా కేంద్రాల ఇంచా ర్జులు, ధాన్యం కొనుగోలు సిబ్బంది పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

E.P. No. 6/2024 in O.S. No. 245/02015

Between:
Perabathula Sailaja
...*Petitioner/ DHr*
AND
1) Kudaravalli Sirisha, W/o. late Veera Venkata atya Nagesh, Hindu, aged 37 years, House wife, resident of Door No. 15-71, Dowlaiswaram Village of Rajahmundry rural, E.G.Dt.,
2) Kudaravalli Venkata Mahesh, S/o. late Veera Venkata atya Nagesh, Hindu, aged 16 years, Student, resident of Door No. 15-71, Dowlaiswaram Village of Rajahmundry rural, E.G.Dt.,
...*1, 2 Respondents/ JDrs*

పై నెంబరు E.P. లో 1, 2 రెస్పాండెంట్లు/ జె.డి.ఆర్స్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్సు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పివేయుచున్నందున పై కోర్టు వారు Rule 22 నోటీసు నిమిత్తం ఆర్డరు వేసియున్నారు. కావున ది. 20-3-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై E.P. లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు E.P. ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి **పి.దోసాలరాజు**
12-3-2025 అడ్వకేట్, రాజమండ్రి

కాంటాక్ట్, అవుట్ సోర్సింగ్ మహిళా ఉద్యోగులకు కూడా ప్రసూతి సెలవులు ఇవ్వాలి

విశాలాంధ్ర - కడియం : ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మేటర్నిటీ లీవ్ కు సంబంధించిన ప్రకటన హర్షించదగ్గ విషయమని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షుడు పి రవికుమార్ అన్నారు. ఎన్ని కాన్పులుకైనా ఈ లీవును వర్తింప చేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇదే విధంగా కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ మహిళా ఉద్యోగులకు కూడా వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మెటర్నిటీ లీవ్ పట్ల ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చిరస్థాయిగా నిలబడుతుందని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా వర్తింప చేస్తే చరిత్రలో మరువరాని అంశంగా మారుతుందని అన్నారు.

ఉపముఖ్యమంత్రికి ధన్యవాదాలు

విశాలాంధ్ర - కాకినాడ : రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చొరవతో తాటిపర్తి హైస్కూల్ పదవతరగతి విద్యార్థుల చిరకాల సమస్యకు పరిష్కారం లభించింది. దీనితో ఈ నెల 17 నుండి జరిగే టెన్త్ పరీక్షలను తాటిపర్తి జడ్పి హైస్కూల్‌లో చదువుతున్న 220 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఎటువంటి అసౌకర్యం గురికాకుండా, నిశ్చింతగా తమ పాఠశాలలోనే పరీక్షలు వ్రాయనున్నారు. తమ సమస్యకు పరిష్కారం కల్పించిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు తాటిపర్తి, కొడవలి, వన్నెపూడి గ్రామాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆనందంతో ధన్యవాదాలు తెలిపారు.

ఎన్‌హెచ్ పై ప్రమాదాల నివారణకు చర్యలు

డీఎస్పీ మురళీమోహన్

విశాలాంధ్ర - ఆలమూరు : 216 ఏ జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు కొత్తపేట డివిజనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్ మురళీమోహన్ అన్నారు. మండల పరిధిలోని జొన్నాడ నుంచి మడికి వరకు 9 కిలోమీటర్ల మేర క్షేత్రస్థాయిలో ప్రమాద స్థలాలను సిఐ సిహెచ్ విద్యాసాగర్‌తో కలిసి ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. మండల పరిధి జాతీయ రహదారిపై 7 డివైడర్లు ఉన్నాయన్నారు. ఈ ప్రదేశాలలో పూర్తి స్థాయిలో ప్రమాదాలు అరికట్టేందుకు తీసుకోవలసిన చర్యలపై స్థానికుల నుండి సమాచారం సేకరిస్తున్నట్లు తెలిపారు. అలాగే చెముడులంక హైస్కూల్, చెముడులంక పరిధి, మడికి మార్కెట్ ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించామన్నారు. రాత్రులు జరిగే ప్రమాదాల నివారణకు పరిపూర్ణమైన విద్యుదీకరణ డివైడర్లు వద్ద ఏర్పాట్లు చేయాలని స్థానికులు అడిగారన్నారు. అలాగే చొప్పెల్ల నుండి మడికి వరకు సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారన్నారు. దీనిపై జాతీయ రహదారి అధికారులతో మాట్లాడతామని ఆయన తెలిపారు. అలాగే జొన్నాడ సెంటర్ వద్ద జాతీయ రహదారిపై ఫ్లై ఓవర్ నిర్మాణంలో జాప్యం పైన ఆయన ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఎం అశోక్, ఎస్ రాము, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జనసేన 12వ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి



విశాలాంధ్ర-సీతానగరం: ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జనసేన 12వ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని మండలం జనసేన పార్టీ మండల ఇంచార్జి మట్ట వెంకటేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకుడు గడకోటి ప్రశాంత్ అన్నారు. పలువురు మాట్లాడుతూ రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్య ంలో రాజనగరం నియోజవర్గం నుంచి 25వేల మంది నాయకులు కార్యకర్తలు వీర మహిళలు జన సైనికులుతో మార్చ్ 14న జరిగే ఆవిర్భావ సభ జరిగే ప్రాంగణానికి చేరుకునేలా ఈ ఏర్పాట్లు సిద్ధం చేశామన్నారు. జనసేన ఆవిర్భవించి 12 సంవత్సరాలు అనేక పోరాటాలు చేసి 2024 ఎన్నికలలో పోటీ చేసిన 21 స్థానాల్లోవంద శాతం స్ట్రైక్ రేట్ తో విజయం సాధించి దేశంలోనే ఒక ప్రత్యేక స్థానం సంపాదించిందన్నారు. 11వ ఆవిర్భావ దినోత్సవ ంలో జనసేనాని అన్నా మాట ప్రకారం రాబోయే 12వ ఆవిర్భావ దినోత్సవం గెలిచిన అనంతరం జరుపుకుంటా మన్నారు. అలాగే ఈ సభను జనసేన ఎమ్మెల్యే, ఎంపీలు కలిసి చరిత్రలో నిలిచిపోయే విధంగా కనివిని ఎరగని రీతిలో ఈ ఏర్పాట్లు చేస్తున్నారని అన్నారు. కావున మండ లంలోని జనసేన నాయకులు జనసైనికులు వీర మహి ళలు తప్పనిసరిగా ఆవిర్భావ సభకు వచ్చే విధంగా సిద్ధం కావాలని జనసేన జరిపే సభను విజయవంతం చేసి చరిత్రలో నిలిచిపోయే విధంగా తమ సహకారం అందించాలని కోరారు.

విద్యార్థుల హాస్టల్ తనిఖీ

విశాలాంధ్ర-దేవరపల్లి: హాస్టల్ విద్యార్థుల సమస్యలు తెలుసుకోవటానికి రాష్ట్రవ్యాప్తంగా హాస్టల్స్ తనిఖీ చేస్తున్నట్లు రాష్ట్ర ఆహార కమిటీ సభ్యుడు జక్కంపూడి కిరణ్ పేర్కొన్నారు. దేవరపల్లిలో గురువారం సాయంత్రం ప్రభుత్వ బీసీ సంక్షేమ హాస్టల్లోను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నానని ముఖ్యంగా ప్రతి విద్యార్థికి సమస్యలను స్లిప్పుల రూపంలో వారి అభిప్రాయాలు సీక్రెట్ గా సేకరించామని తెలిపారు. రాష్ట్రంలో ఎస్సీ బీసీ ఎస్సీ బీసీ హాస్టలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తున్నామని తెలిపారు రాష్ట్రంలో బీసీ హాస్టల్స్ 1092 ఉన్నాయని అందులో 90000 విద్యార్థులు ఉన్నారని తెలిపారు. ఎస్సీ హాస్టల్స్ పదివేల 44 ఉన్నాయని 84600 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు ఈ సందర్భంగా వంటశాలలోని పంటలను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు అనంతరం దేవరపల్లి మండలంలోని చిన్నాయగూడెం హాస్టల్ పరిశీలించడానికి వెళ్లారు. ఏ ఎస్ డబ్ల్యూ ఓ శ్రీనివాస్, హాస్టల్ వార్డెన్ రమాదేవి, ఉన్నారు.

తమ్మయ్యబాబు వల్ల మనోభావాలు దెబ్బతినలేదు : డాక్టర్ శ్వేత

విశాలాంధ్ర - ఏలేశ్వరం : ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఇటీవల జరిగిన సంఘటనపై జనసేన పార్టీ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబును పదవి నుంచి సస్పెండ్ చేస్తూ జనసేన పార్టీ నిర్ణయం తీసుకుంది. దీంతో ప్రత్తిపాడులో ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక రోగికి వైద్యం నిమిత్తం వరుపుల తమ్మయ్యబాబు డాక్టర్లతో దురుసుగా ప్రవర్తించాడనే కారణంతో పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుందని తెలుసుకున్న డాక్టర్ శ్వేత లింగంపర్తిలో వరుపుల తమ్మయ్యబాబును వారి నివాసం వద్ద కుటుంబ సభ్యులతో కలిశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆరోజు ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన ఘటనలో తమ్మయ్య బాబు వలన నాకు ఎటువంటి ఇబ్బంది కలగలేదని, నా మనోభావాలు దెబ్బతినలేదని డాక్టర్ శ్వేత, వారి కుటుంబ సభ్యులు మీడియా ముఖంగా తెలిపారు.

వకుళమాత అన్నప్రసాద భవన నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర- ఆత్రేయ పురం : కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి గాం చిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆల యంలో భక్తులు స్వామివారి వసంత మండపంలో కళ్యాణం, అష్టోత్తర పూజలు అర్చకులు ఘనంగా నిర్వహించారు. చందన సరూపుడైన వెంకటేశ్వర స్వామి వారిని భక్తులు దర్శించుకుని అన్నప్రసా దాలు స్వీకరించారు. అనంతరం ఈ ఆలయ సన్నిధిలో నూతనంగా నిర్మిస్తున్న వకుళమాత అన్నప్రసాద భవన నిర్మాణానికి విజయవాడ వాస్తవ్యులు సోమిశెట్టి ఆంజనేయులు, వారి కుటుంబ సభ్యులు రూ.1,01,116/-లు అందజే శారు. వీరికి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించారు. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేతుల మీదుగా స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు, సూపరింటెండెంట్ పులపర్తి రాంబాబు వర్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ప్రతి గ్రామానికి అభివృద్ధి... ప్రతి ఇంటికి సంక్షేమం...

– మంత్రి నాదెండ్ల మనోహర్

విశాలాంధ్ర – కాకినాడ రూరల్ : అభివృద్ధి ప్రతి గ్రామానికి..సంక్షేమం ప్రతి ఇంటికి చేరాలనే కొత్త ఆలోచనతో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గౌరవ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌లు పనిచేస్తున్నట్లు రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. బుధవారం కాకినాడ రూరల్ నియోజకవర్గం పండూరు గ్రామంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్..కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, కుడా చైర్మన్ తుమ్మల బాబు, పౌరసరఫరాల అధికారులు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. తొలుత పండూరు గ్రామంలోని పౌరసరఫరాల శాఖకు సంబంధించి ఎండియు ఆపరేటర్ ఏ చిట్టిబాబు పంపిణీ చేస్తున్న నిత్యవసర సరుకులు నాణ్యతను పరిశీలించారు. అనంతరం రచ్చబండ కార్యక్రమంలో పండూరు గ్రామస్తుల నుంచి సమస్యలు తెలుసుకున్నారు. పింఛన్లు మంజూరు, డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణం, కలుషిత మైపోయిన పండూరు చెరువును బాగు చేయడంతో పాటు చుట్టూ వాకింగ్ ట్రాక్, స్మశాన వాటిక, తమ్మవరం భూములు వంటి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ఎంతవరకు ప్రజలకు చేరుతున్నాయో, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలను తెలుసుకునేందుకు రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేసేమన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి ప్రతి గ్రామానికి.. సంక్షేమం ప్రతి ఇంటికి చేరాలనే కొత్త ఆలోచనతో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గౌరవ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌లు పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. పండూరు గ్రామంలో ఉన్న 1,834 గృహాలకు గాను 1,682 బియ్యం కార్డుదారులకు దీపం-2 పథకం కింద నూటికి నూరు శాతం లబ్ధి పొందుతున్నారన్నారు. దీపం -2 పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందించామన్నారు. మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మహిళలకు సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో రోడ్లు, కాలువలు, పంచాయతీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని మంత్రి తెలిపారు. గ్రామస్తులు కోరిక మేరకు వచ్చే ఏడాది వేసవి నాటికి పండూరు చెరువును ఆధునీకరించి గ్రామస్తులకు ఆహ్లాదకర మైన వాతావరణం కల్పించడంతోపాటు వాకింగ్ ట్రాక్ ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటాన్నారని దినిలో భాగంగా పంచాయతీల అభివృద్ధికి చర్యలు చేపడం జరిగిందన్నారు. ప్రజలకు అవసరమైన తాగునీరు ఇతర అవసరతలను గ్రామపంచాయతీ ద్వారా ఒక ప్రణాళిక ప్రకారం పని చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం పై ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దన్నారు. ప్లాస్టిక్ బియ్యం అంటూ చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలకు పౌష్టికాహారాన్ని అందించాలనే లక్ష్యంతో ఫోర్టుఫైడ్ బియ్యాన్ని కలిపి అందిస్తున్నామన్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కిలో బియ్యానికి రూ.46.10పైసలు ఖర్చు చేస్తుందని దానిని ప్రతి ఒక్కరు సద్వినియోగం... సద్విని చేసుకోవాలని మంత్రి సూచించారు. పౌర సరఫరాల ద్వారా ప్రతినెల బియ్యంతో పాటు పంచదార, రూ.60లకే కందిపప్పును అందిస్తుందన్నారు. భవిష్యత్తులో రాగులు, ఇతర మిల్లెట్స్ కూడా ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో తొలిసారిగా మే నెల నుంచి పాఠశాలలు తెరిచే సమయానికి సన్న బియ్యంతో మధ్యాహ్నం భోజనం పథకాన్ని అమలు చేయనున్నట్లు రాష్ట్ర మంత్రి మనోహర్ పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థులతో పాటు సంక్షేమ వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాల్లో ఈ సన్నబియ్యం అందించడం జరుగుతుందన్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం 1లక్ష 14వేల మెట్రిక్ టన్నులు రైతులు నుంచి కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో అధికార యంత్రం అహర్నిశలు కృషి చేస్తున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా 220 కోట్లు రూపాయలు ప్రతినెల పింఛన్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ఏప్రిల్ నుంచి కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు పంపిణీ చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని ఆయన తెలిపారు. అదేవిధంగా మే నెలలో రూ.9,600 కోట్లతో తల్లి వందనం పేరుతో 15 వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయతీలో ఒకేరోజు గ్రామసభ నిర్వహించి, గ్రామ సభ తీర్మానాలు చేసి ప్రతి గ్రామంలో కూడా సిమెంట్ రోడ్డు నిర్మాణం ప్రారంభించారని తెలిపారు. కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ప్రజలకు ఎంతవరకు చేరుతున్నాయి, ప్రభుత్వ పరిపాలనలో ప్రజలు మార్పు ఏమైనా కోరుకుంటున్నారా, ఇతర ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు పండూరు గ్రామంలో రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చేందుకు సుమారుగా 500 కుట్టు మిషన్లు వచ్చాయని ఆయన తెలిపారు. పండూరు గ్రామంలో సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే నానాజీ తెలిపారు. జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ ఎం దేవులా నాయక్, డీఎస్వో ఆర్ఎస్ సత్యనారాయణ రాజు, పండూరు ఎంపిటిసి అనంతలక్ష్మి, కాకినాడ రూరల్ మండలం అధికారులు, గ్రామ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయండి : ఎంపీ మహేష్

విశాలాంధ్ర ప్రతినిధి – ఏలూరు : ఏలూరు జిల్లా పరిధిలోని జాతీయ రహదారుల్లో ప్రమాదాల నివారణకు సబ్ వేస్ లు, ఫ్లై ఓవర్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పార్లమెంట్ హౌస్ మంత్రి చాంబర్ రోడ్ లోని కార్యాలయంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని ఎంపీ మహేష్ కుమార్ కలిసి వినతి పత్రం అందజేశారు.

-కొల్లేటికోటకు డబుల్ లేన్ రోడ్డు నిర్మాణానికి రూ.109 కోట్లు ఇవ్వండి : జిల్లాలోని గుండుగొలను నుండి పెద్దింట్లమ్మ దేవాలయం వరకు దాదాపు 24 కిలోమీటర్ల రహదారి కొల్లేరు సరస్సు ప్రాంతం నుంచి వెళ్తుందని, కొల్లేటిలంక గ్రామాలకు ప్రసిద్ధ పెద్దింట్లమ్మ అమ్మవారి దేవాలయానికి ఏడాది పొడవునా యాత్రికులు సందర్శిస్తారని, పర్యాటక ప్రదేశమైన కొల్లేరుకు ప్రపంచంలోని వివిధ దేశాల నుండి వచ్చే పక్షులను సందర్శించడానికి కొల్లేరు సరస్సు ప్రాంతాన్ని పర్యాటకులు సందర్శిస్తారని ఎంపీ మహేష్ కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే ఉన్న సింగిల్ లేన్ సర్ఫేస్ రోడ్డు అగడలంక ఛానల్‌కు సమాంతరంగా ఉందని, ఈ రహదారిలో ప్రజలు, పర్యాటకులు పడుతున్న ఇబ్బందులు దృష్ట్యా డబుల్ లేన్ రోడ్డు నిర్మాణానికి రూ.109 కోట్లు మంజూరు చేయాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.

-ఏడు బ్లైండ్ స్పాట్లు వద్ద ఫ్లై ఓవర్లు, సబ్ వేస్ నిర్మించండి : భీమడోలు వద్ద రెండు కి.మీ ఫ్లై ఓవర్ నిర్మించాలని, రోడ్డుకు ఇరువైపులా ఉన్న కూరెళ్లగూడెం వద్ద ప్రజలు ఇంటర్‌చేంజ్ క్రాస్ పాయింట్‌ను దాటి అవతలి వైపునకు రాకపోకలు సాగించే సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయని కేంద్రమంత్రి దృష్టికి ఎంపీ తీసుకెళ్లారు. అంబర్‌పేట, వడ్లపట్ల జెడ్పీ రోడ్డు నుంచి అంబర్‌పేట పొలిమేర పుంత వరకు 1200 మీటర్ల మేర ఫ్లై ఓవర్ నిర్మించాలని కోరారు. అలాగే పి.కన్నాపురం నుండి పుల్లకి ఇంటర్‌చేంజ్ పాయింట్ వద్ద 600 మీటర్లు రాంగ్ రూట్ లో ప్రయాణిస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారని ఎంపీ మహేష్ కుమార్ కేంద్రమంత్రికి వివరించారు. ఈ నేపథ్యంలో ఆర్అండ్ బీ రోడ్డు నుండి కైకరం ముగింపు పాయింట్ వరకు కిలోమీటర్ పొడవు ఫ్లై ఓవర్ లేదా సబ్-వే నిర్మించాలని, మేజర్ పంచాయతీలైన చేబ్రోలు, నారాయణపురం వద్ద నర్సాపురం వైపు ఆర్ అండ్ బీ రోడ్డు దాటుతున్నప్పుడు జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అవుతుందని, ప్రమాదాలను తగ్గించేందుకు తాళ్లాపురం పుంత రోడ్డు నుంచి చేబ్రోలు మీదుగా నారాయణపురం గ్రామ శివారు వరకు కిలోమీటర్ పొడవునా ఫ్లై ఓవర్ లేదా సబ్ వే నిర్మించాల్సిన అవసరాన్ని ఎంపీ మహేష్ కుమార్ కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఎన్ హెచ్ -216ఏ, ఎన్.హెచ్-16 జాతీయ రహదారిలో గుర్తించిన ఏడు బ్లైండ్ స్పాట్లు వద్ద ఫ్లైఓవర్‌లు, సబ్ వేస్‌ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి ఎంపీ మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

దరఖాస్తుదారుడు సంతృప్తి చెందేలా పిజిఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం...

- పరిష్కార విధానంపై ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఐవిఆర్ఎస్ సర్వే....
- ధరఖాస్తుదారుడితో మర్యాదగా ప్రవర్తించాలి..
- సమస్యను సావధానంగా వినాలి...
- జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి...

విశాలాంధ్ర- ఏలూరు: దరఖాస్తుదారుడు సంతృప్తి చెందులా పిజిఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం విధానం ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తహసీల్దార్ లను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో బుధవారం ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా ముఖ్యమంత్రి కార్యాలయం, రాష్ట్రమంత్రులు, ఎమ్మెల్యే, తదితర ప్రజాప్రతినిధుల నుండి అందిన దరఖాస్తుల పరిష్కార అంశంపై ఆర్డీఓ, తహశీల్దార్లతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. పేదప్రజలు పిజిఆర్ఎస్‌లో తమ సమస్యలకు పరిష్కారం కోరుతూ దరఖాస్తులు సమర్పిస్తుంటారని, వాటికి అర్హత కలిగిన ధరఖాస్తులలో ఫిర్యాదీదారుడు సంతృప్తికరమైన రీతిలో నాణ్యమైన పరిష్కారాన్ని అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, తదితరాల వారి వద్ద నుండి అందిన ప్రజా సమస్యల ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రతీ దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. దరఖాస్తులను నిర్ణీత సమయంలోగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, అర్హత లేని దరఖాస్తులను తిప్పి పంపుతూ అందుకు గల కారణాలను స్పష్టంగా ధరఖాస్తుదారునికి, సదరు ప్రజాప్రతినిధికి తెలియజేయాలన్నారు. రెవిన్యూ చట్టాలపై తహసీల్దార్లు, రెవిన్యూ సిబ్బంది పూర్తిస్థాయిలో అవగాహన కలిగిఉండాలని, తాను మండల పర్యటనలలో తహసీల్దార్ కార్యాలయం, ఇతర మండల కార్యాలయాలను సందర్శించి ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన దరఖాస్తుల పరిష్కార విధానాన్ని పరిశీలిస్తామన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వర రావు, నూజివీడు సబ్ కలెక్టర్ స్మరన్ రాజ్,ఆర్డీఓలు అచ్యుత్ అంబరీష్, రమణ, జిల్లాలోని అన్ని మండలాలాల తహసీల్దార్లు, పాల్గొన్నారు.

కవితల పోటీలకు ఆహ్వానం

విశాలాంధ్ర-కాకినాడ : విశ్వావసు-ఉగాది సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా రచయితల సంఘం, వేణుగోపాల సంస్కృత ప్రచార సభల సంయుక్త ఆధ్వర్యంలో 30వ తేదీ ఆదివారం ఉగాది సందర్భంగా యువకవితా పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ పోటీలకు 35సం.రాల గల యువ కవుల నుండి కవితలు ఆహ్వానిస్తున్నారు. తమ కవితలను జిల్లా రచయితల సంఘం ఉపాధ్యాయులు మాకినీడి సూర్య భాస్కర్ సెల్ నెం.9491504045కి వాట్సాప్ లో 22వ తేదీ నాటికి పంపగలరని కోరుతున్నాము.

అంశము : 'నవవసంతం – నవమానవుడు' పోటీలలో ఉన్న కవితలకు ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇవ్వడమే కాకుండా ఎంపిక చేసిన 10 మంది కవులతో కవి సమ్మేళనం జరుగుతుంది. కవులందరికీ పోటీలకు ఇదే మా ఆహ్వానం. **వివరములకు :** సిహెచ్ సుబ్బారావు సెల్ : **9866733293, 2.** సరిపెల్లి శ్రీరామచంద్రమూర్తి సెల్ : **9441563789.**

ఆటో స్టిక్కర్లను ఆవిష్కరించిన మర్రెడ్డి

విశాలాంధ్ర – పిఠాపురం : 100 పర్సంట్ స్ట్రైక్రేట్ సాధించిన పార్టీగా నిలిచిన జనసేన పార్టీ మార్చి 14వ తేదీ ఆవిర్భవ దినో త్సవం సంధర్భంగా ఇప్పటికే పార్టీ శ్రేణులు ఏర్పాట్లు భారీగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పార్టీ చేస్తున్న కార్యాక్రమాన్ని ప్రజలకు చేరవేసేందుకు పలు వేదికల ద్వారా ప్రచారాలు నిర్వహిస్తున్నారు. అదే విధంగా పిఠాపురం పట్టణానికి చెందిన రిట్కెర్డ్ ఎస్సై బొజ్జా లోవరాజు(నానాజీ) సుమారు 500లకు పైగా ఆటో స్టిక్కర్లను తన సొంత ఖర్చులతో ముద్రింపజేశారు. ఈ స్టిక్కర్లను పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ ఆవిష్కరించారు. బొజ్జా నానాజీ తన పదవీకాలం ఇంకా ఉన్నా పార్టీ మీద ఉన్న మక్కువతో, పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు, ఆలోచనా విధానం నచ్చి వాలంటరీ రిట్కెర్మెంట్ తీసుకుని పార్టీలో జాయిన్ అయ్యారని, ఆయన పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారని తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పిఠాపురం గవర్నమెంట్ హాస్పిటల్ డైరెక్టర్ బొజ్జా కుమార్, ఏలేరు ప్రాజెక్టు ఛైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్, జనసేన నాయకులు పిల్లా శివశంకర్, మధు, నక్కా శ్రీనివాస్ (బద్రి), వీరమహిళలు కేతీనిడి గౌరీమణి తదితరులు పాల్గొన్నారు.